మన.. ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం...

B9 NEWS నిజం - మా ఇజం



PUBLISHED FROM: Telangana & Andhrapradesh | సంపుటి : 01 | సంచిక : 279 | ఆదివారం 08-11-2026 | ఎడిటర్ : పులిజ్వాల చంద్రకాంత్ | పేజీలు : 08 | వెల : 05/-



పొంగులేటి కంపెనీకి లబ్ధి

- కొడంగల్ టెండర్లలో పొంగులేటి కంపెనీకి లబ్ధి: కేటీఆర్
- కొడంగల్ ఎత్తిపోతలలో భారీ అవకతవకలు జరిగాయన్న కేటీఆర్
- రూ.1450 కోట్ల నుంచి రూ.6825 కోట్లకు ప్రాజెక్టు వ్యయాన్ని పెంచారని విమర్శ
- ఇది క్రోనీ క్యాపిటలిజం, పగటి దోపిడీ అంటూ తీవ్ర విమర్శ

2

విద్యారంగంలో కీలక సంస్కరణలు: భట్టి



2

మన ప్రజాపక్షం,హైదరాబాద్

విద్యారంగ అభివృద్ధికి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం చేపడుతోన్న సంస్కరణలు... రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు దోహదపడతాయని డిప్యూటీ సీఎం



ప్రాజెక్టుల్లో నీల్లన్నీ తాగేందుకే





రైతులకు సీఎం రేవంత్ కీలక హెచ్చరిక!

- సంక్రాంతి తర్వాత అన్ని జిల్లాల్లో పర్యటిస్తానన్న సీఎం రేవంత్
- ఎల్‌నినోతో వర్షాభావ పరిస్థితులుంటాయని ప్రజలకు అప్రమత్తం
- ప్రాజెక్టుల్లోని నీళ్లు తాగునీటికే సరిపోతాయని స్పష్టీకరణ
- రైతులు ఆరుతడి పంటలే సాగు చేయాలని సూచన
- గడ్డం పెంచుకున్నంత మాత్రాన తనలా మారలేరంటూ కేటీఆర్‌పై విమర్శలు

2

మన ప్రజాపక్షం,కొడంగల్

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఎదురయ్యే అవకాశముందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రాజెక్టుల్లో ప్రస్తుతం ఉన్న నీళ్లు తాగునీటి అవసరాలకే సరిపోతాయని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని, రైతులు ఆరుతడి పంటలే సాగు చేయాలని సూచించారు. ఎల్‌నినోపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ప్రచారాన్ని నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. కష్టకాలంలో ప్రజలకు అండగా ఉండాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అందరం కలిసికట్టుగా పరిస్థితులను ఎదుర్కొందామని పిలుపునిచ్చారు.సంక్రాంతి తర్వాత రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటిస్తానని సీఎం ప్రకటించారు. మూడు రోజుల కొడంగల్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా శనివారం హకీంపేట, దుద్యాల మండలాల్లో రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ప్రారంభించారు. పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. హకీంపేటలో నిర్మిస్తున్న ఎడ్యుకేషన్ హబ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో బీఆర్ఎస్ నేతలపై విమర్శలు గుప్పించారు.ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం ఉంటే తెలంగాణలోనే కరవు వచ్చినట్లు బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని రేవంత్ విమర్శించారు. బావబామ్మర్దులు ఊళ్లపై పడి



ట్రంప్‌ను ఇకపై నమ్మలేం..

3

అమెరికా దాడుల భయంతో ప్రజలకు అయోడిన్ మాత్రలు పంచుతున్న ఇరాన్!

- అమెరికా నుంచి సైనిక దాడి జరగవచ్చనే ఆందోళనలతో అప్రమత్తమైన ఇరాన్
- అణు కేంద్రాల సమీపంలో నివసించే ప్రజలకు అయోడిన్ మాత్రలు పంపిణీ
- రేడియోధార్మికత నుంచి థైరాయిడ్ గ్రంథిని కాపాడేందుకు ఈ చర్య
- విదేశీ మీడియా కథనాలను ఖండించిన ఇరాన్.. కానీ మాత్రల పంపిణీని ధ్రువీకరించిన వైనం
- ఇరాన్ అణు కార్యక్రమంపై అమెరికా కఠిన వైఖరితో పెరిగిన ఉద్రిక్తతలు

మన ప్రజాపక్షం,డెస్క్

అమెరికాతో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఇరాన్ ప్రభుత్వం కీలక ముందు జాగ్రత్త చర్యలు చేపట్టింది. తమ అణు కేంద్రాలపై అమెరికా సైనిక దాడి చేయవచ్చనే ఆందోళనల మధ్య, ఆయా కేంద్రాల సమీపంలో నివసించే ప్రజలకు అయోడిన్ మాత్రలను పంపిణీ చేస్తోంది. అణు

ప్రతీ కమతానికి భూధార్ ఇస్తాం

శాటిలైట్ సర్వేతో భూముల క్రమబద్ధీకరణ

రూ.40వేల కోట్లతో 8లక్షల ఇళ్లు నిర్మించాం: పొంగులేటి

మన ప్రజాపక్షం,హైదరాబాద్



2

భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా శాటిలైట్ సర్వే నిర్వహించి.. భూములను క్రమబద్ధీకరిస్తాం. పట్టాదార్ పాస్ బుక్‌లో నక్ష మ్యాప్‌ను జతచేసి ప్రతీ కమతానికి భూధార్ నంబర్ ఇస్తాం. రాష్ట్రవ్యాప్తంగా నిరుపేదలకు రూ.40 వేల



2

4.5 లక్షల మందికి చేయూత పింఛన్లు

దీపావళి కానుకగా మరో 4.5 లక్షల మందికి చేయూత పింఛన్లు: మంత్రి సీతక్క

మన ప్రజాపక్షం,హైదరాబాద్

దీపావళి పండుగ కానుకగా మరో 4.5 లక్షల మందికి చేయూత పింఛన్లను ఇవ్వనున్నట్లు తెలంగాణ మంత్రి సీతక్క ప్రకటించారు. అర్హులైన కొత్త లబ్ధిదారులకు పింఛన్లను తమ ప్రభుత్వం మంజూరు

వరి ధాన్యం నిల్వకు ఆధునిక సైలోలు

తేమను నియంత్రించి, శుభ్రపరిచి నిల్వ చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణం

ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి ఉత్తమ్ ఆదేశం

మన ప్రజాపక్షం,హైదరాబాద్

వరి ధాన్యాన్ని శాస్త్రీయ పద్ధతుల్లో ఆరబెట్టి, నాణ్యతను కాపాడుతూ ఎక్కువ కాలం భద్రపరిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఆధునిక సైలోలను ఏర్పాటుకు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తోంది. పంట కోత తర్వాత నిల్వ నష్టాలను తగ్గించడం, మార్కెట్‌లో మంచి ధర వచ్చేవరకు రైతులు ఆ ధాన్యాన్ని భద్రపరచుకునే వీలు కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యం. సైలోల నిర్మాణం, నిర్వహణ, నిధుల సమీకరణపై శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో



2



2

గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కేంద్రంగా హైదరాబాద్

'అర్థ ఫిన్‌టెక్' కార్యాలయ ప్రారంభోత్సవంలో మంత్రి దుద్దిళ్ల

మన ప్రజాపక్షం,హైదరాబాద్

ఫిన్‌టెక్, గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగాల్లో హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దాలన్నదే తమ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

బీఆర్ఎస్ పార్టీ నిరర్ధక ఆస్తి

తొమ్మిది సర్వేలు చేసినా డిండికి నీళ్లు ఎక్కడి నుంచి తీసుకోవాలో చెప్పలేదు

ఏడుల నుంచి డిండికి నీళ్లు తెస్తామన్న సీఎం..

జిల్లాల మధ్య నీటి వివాదాలు సృష్టిస్తున్నారు: కల్వకుంట్ల కవిత

మన ప్రజాపక్షం,హైదరాబాద్

ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నిరర్ధక ఆస్తి(నాన్ పర్‌ఫార్మింగ్ అసెట్)గా మిగిలిపోయిందని తెలంగాణ రక్షణ సమితి పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు తొమ్మిది సర్వేలు చేసిన బీఆర్ఎస్.. డిండి ఎత్తిపోతలకు ఎక్కడి నుంచి నీళ్లు తీసుకోవాలో చెప్పలేకపోయిందని విమర్శించారు.




2

విశాఖ వేదికగా.. గ్లోబల్ సమ్మిట్..

ప్రపంచ పెట్టుబడులే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం

- నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖలో 'సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్'
- 59 దేశాల నుంచి 1250 మందికి పైగా ప్రతినిధుల భాగస్వామ్యం
- ఏపీలో పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా సీఎం చంద్రబాబు సమీక్ష
- వాణిజ్యం, గ్రీన్ ఎనర్జీ సహా ఆరు కీలక రంగాలపై ప్రధానంగా చర్చలు
- పారిశ్రామిక భాగస్వామ్యాల కోసం 400 బీటుబీ సమావేశాలు



2

మన ప్రజాపక్షం,అమరావతి

విశాఖపట్నం నగరం మరో ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ సదస్సుకు వేదిక కానుంది. భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ఆధ్వర్యంలో 31వ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ నవంబర్ 12,

All are Continues Second Page

పొంగులేటి కంపెనీకి లబ్ధి

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. కొడంగల్-నారాయణపేట-మక్తల్ ఎత్తిపోతల పథకం టెండర్లలో భారీ అవకతవకలు జరిగాయని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన కంపెనీకి అనుచిత లబ్ధి చేకూర్చారని ఆరోపించారు.ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం 2014లో సుమారు రూ.1,450 కోట్లుగా ఉండగా, దానిని ఇప్పుడు రూ.6,825 కోట్లకు పెంచారని కేటీఆర్ విమర్శించారు. రైతులకు ఇంకా చుక్క నీరు అందకముందే, అంచనా వ్యయాన్ని దాదాపు ఐదు రెట్లు పెంచి రాష్ట్ర సంపదను దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. టెండర్ల ప్రక్రియలో మంత్రి పొంగులేటి కంపెనీ ప్రధాన పోటీదారుగా ఉందని, మిగతా కంపెనీలన్నీ నామమాత్రపు పోటీదారులేనని ఆయన ఆరోపించారు.ఈ వ్యవహారంపై కేటీఆర్ తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

"క్రోనీ క్యాపిటలిజం, పగటి దోపిడీ అనే పదాలు కూడా ఈ దోపిడీ ముందు చాలా చిన్నవి అయిపోతున్నాయి. రాహుల్ గాంధీ గారూ.. ఈ దోపిడీని వర్ణించడానికి దయచేసి ఏదైనా కొత్త పదాన్ని వెతకడంలో నాకు సహాయం చేయండి" అని అన్నారు.ప్రజల అవసరాలను పక్కనపెట్టి, ప్రాజెక్టుల పేరుతో అంచనాలు పెంచి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని కేటీఆర్ దుయ్యబట్టారు. టెండర్ల ప్రక్రియలో పారదర్శకత లేకుండా, తమకు అనుకూలమైన కంపెనీలకే పనులు కట్టబెట్టేలా కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు.



బీఆర్ఎస్ పార్టీ నిరర్థక ఆస్తి

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఏదుల నుంచి డిండికి నీళ్లు తెస్తామని చెప్పి..

జిల్లాల మధ్య నీటి వివాదాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. నల్లగొండ జిల్లాలోని డిండి ప్రాజెక్టును శనివారం సందర్శించిన కవిత.. ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. డిండి ఎత్తిపోతలకు ఏదుల నుంచి నీరు తేవడం అంత సులువుకాదని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.ఎల్లూరు పంపుహౌస్ కోసం చేపట్టిన బ్లాస్టింగ్‌తో కల్వకుర్తి పంపుహౌస్‌లో ఒక పంపు దెబ్బతిని ఏళ్లు గడుస్తున్నా మరమ్మతులు చేపట్టలేదని తెలిపారు. ప్రస్తుతం 0.6 టీఎంసీల కోసం మరో సోర్సు కోసం పంపుహౌస్ తవ్వితే కల్వకుర్తి, పాలమూరు పంపుహౌస్‌లకు ప్రమాదం తప్పదని హెచ్చరించారు. ఇన్ని అడ్డంకుల మధ్య ఏదుల నుంచి డిండికి లింకు చేస్తామనడం, రెండు జిల్లాల ప్రజల మధ్య నీటి వివాదాలు సృష్టించడమేనని అన్నారు. కాళేశ్వరం అదనపు టీఎంసీ నీటితో బస్వాపూర్ మీదుగా డిండి ఎత్తిపోతలకు నీళ్లు ఇవ్వడమే శాశ్వత పరిష్కారమని పేర్కొన్నారు. లేదంటే బస్వాపూర్ రిజర్వాయర్ నుంచి శివన్నగూడెం, కిష్టరాయన్‌పల్లి మీదుగా డిండికి నీటిని తరలించవచ్చని ప్రతిపాదించారు.మూడో ప్రతిపాదనగా మల్లన్న సాగర్ నుంచి కొండపోచంపల్లికి అక్కడి నుంచి శామీర్‌పేట చెరువు, శివన్నగూడెంల నుంచి డిండి రిజర్వాయర్‌ను నింపవచ్చని సూచించారు. కృష్ణా జలాలను కాపాడుకునేందకు గతంలో బీఆర్ఎస్, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రయత్నించలేదని ఆరోపించారు. కాగా, ఎల్‌నినో నేపథ్యంలో ప్రతి ఎకరాకు రూ.25వేలు పరిహారంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎసకు ప్రజలు బుద్ధి చెప్పాలని కవిత పిలుపునిచ్చారు.

4.5 లక్షల మందికి చేయూత పింఛన్లు

మొదటి పేజీ తరువాయి

చేయనుందని తెలిపారు. శనివారం మంత్రి సీతక్క ఓ ప్రకటన విడుదల చేశారు. కొడంగల్‌లో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నట్లు చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎంతో పాటు మంత్రి సీతక్క కూడా పాల్గొననున్నారు. వితంతువులు, ఒంటరి మహిళలకు కొత్తగా పింఛన్లను ప్రభుత్వం మంజూరు చేయనుందని తెలిపారు. దివ్యాంగులు, నేత కార్మికులు, గీత కార్మికులకు చేయూత ఇవ్వనుందని వెల్లడించారు.కొడంగల్‌లో పలువురు లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తామని మంత్రి సీతక్క అన్నారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పంపిణీ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలిపారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారుల చేతుల మీదుగా ఈ పత్రాలను పంపిణీ చేస్తారని చెప్పారు. కొత్తగా పింఛన్లకు మంజూరైన వారందరికీ ఈ నెల నుంచే చెల్లింపులు చేస్తామని స్పష్టం చేశారు. పండుగ వేళ లక్షలాది కుటుంబాలకు ఆర్థిక భరోసాను తమ ప్రభుత్వం కల్పించనుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

ప్రతీ కమతానికి భూధార్ ఇస్తాం

మొదటి పేజీ తరువాయి

కోట్లతో 8 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇచ్చాం" అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివ్ష?సరెడ్డి తెలిపారు. శనివారం రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రంలో రూ. కోటితో నిర్మించిన ఎంపీడీవో కార్యాలయ భవనం, హైమాస్ట్ లైట్లను షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు.అలాగే మండల తహసీల్దార్ కార్యాలయం, ధ్వాక్రా భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. గతంలో బీఆర్ఎస్ దొరల పాలనలో రూ.8.23లక్షల కోట్ల అప్పులు చేశారని, ఆ అప్పులకు ప్రతీనెల రూ.6,500 కోట్లు వడ్డీ చెల్లిస్తూనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం ధరణిని తీసుకువచ్చి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని, ప్రజాప్రభుత్వం వచ్చిన తర్వాత ధరణిని బంగాళాఖాతంలో కలిపి భూ భారతి చట్టం తీసుకువచ్చి భూ సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. ప్రతీ జిల్లాలో మొదటి విడతలో 70 గ్రామాలను సర్వే చేయించామని తెలిపారు. వచ్చే ఏడాదిన్నర కాలంలో 10,486 గ్రామాల్లో సర్వే చేయిస్తామని తెలిపారు.

విద్యారంగంలో కీలక సంస్కరణలు: భట్టి

మొదటి పేజీ తరువాయి

మల్లు భట్టి విక్రమార్క అన్నారు. 15న నగరంలో జరగనున్న తెలంగాణ స్టేట్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర విద్యా మహాసభ పోస్టర్‌ను డిప్యూటీ సీఎం శనివారం ప్రజాభవన్‌లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చడంతో పాటు విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పిస్తున్నామని చెప్పారు. ఎస్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరకొండ సైదులు, ప్రధాన కార్యదర్శి పోచయ్య పాల్గొన్నారు.



గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్

కేంద్రంగా హైదరాబాద్

మొదటి పేజీ తరువాయి

చెప్పారు. ప్రపంచ స్థాయి డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పన, అడ్వాన్స్డ్ టెక్నాలజీస్‌లో పరిశోధన, అభివృద్ధి(ఆర్‌డీ)కి ప్రోత్సాహం, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం గల మానవ వనరులను తీర్చిదిద్దడంపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు.సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న అర్థ ఫిన్‌టెక్ హైదరాబాద్ కార్యాలయాన్ని శనివారం హైటెక్ సిటీలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ఐటీ రంగంలో హైదరాబాద్ సాధించిన అంతర్జాతీయ గుర్తింపును ఫిన్‌టెక్, డిజిటల్ బ్యాంకింగ్, గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగాలకూ విస్తరించేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. తెలంగాణ రైజింగ్-2047 విజన్‌లో భాగంగా పెట్టుబడులకు, ఆవిష్కరణలకు, ఎమర్జింగ్ టెక్నాలజీస్‌కు దేశంలోనే అత్యుత్తమ గమ్య స్థానంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు.



విశాఖ వేదికగా..

గ్లోబల్ సమ్మిట్..

మొదటి పేజీ తరువాయి

13 తేదీల్లో విశాఖలో జరగనుంది. 'నావిగేటింగ్ న్యూ వరల్డ్ ఆర్డర్: ట్రేడ్, టెక్నాలజీ, ట్రస్ట్' అనే థీమ్‌తో నిర్వహించే ఈ సదస్సులో 59 దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొననున్నారు. ప్రపంచ దేశాల ప్రభుత్వ ప్రతినిధులు, పారిశ్రామిక దిగ్గజాలు, సాంకేతిక నిపుణులను ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం.ఈ సదస్సు ఏర్పాట్లపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు సీఐఐ ప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ఈ సదస్సు ద్వారా ప్రపంచానికి తెలియజేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. విధాన రూపకర్తలు, పెట్టుబడిదారులు, విద్యాసంస్థలు, అంకుర సంస్థలను అనుసంధానించడం ద్వారా చర్చలను వాణిజ్య, సాంకేతిక భాగస్వామ్యాల దిశగా నడిపించాలని సూచించారు. రాష్ట్రంలో పెట్టుబడులు సురక్షితం, సులభతరం అనే భరోసాను ప్రపంచ పారిశ్రామికవేత్తలకు కల్పించాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, సెమికండక్టర్ రంగాల్లో ఉన్న పెట్టుబడి అవకాశాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు.ఈ సదస్సులో మొత్తం 1,250 మందికి పైగా దేశ, విదేశీ ప్రతినిధులు పాల్గొంటారని అంచనా. వీరిలో 15 మంది విదేశీ మంత్రులు, 40 మందికి పైగా అంతర్జాతీయ వక్తలు, 350 మంది విదేశీ ప్రతినిధులు, 900 మంది భారతీయ ప్రతినిధులు ఉన్నారు. సింగపూర్, నేపాల్, యూఏఈ, కెనడా, ఈజిప్ట్ వంటి అనేక దేశాల నుంచి ప్రభుత్వ ప్రతినిధులు, మంత్రులు హాజరుకానున్నారు. అలాగే, ప్రపంచ ఆహార కార్యక్రమం, ఆసియా అభివృద్ధి బ్యాంకు, ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం వంటి అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు కూడా పాల్గొంటారు.రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో ఆరు కీలక అంశాలపై ప్రధానంగా చర్చలు జరగనున్నాయి. వాణిజ్యం-పెట్టుబడులు, వ్యవసాయం-ఆహార భద్రత, నైపుణ్యాలు-అంతర్జాతీయ ఉపాధి, టెక్నాలజీ-భవిష్యత్ పరిశ్రమలు, స్వచ్ఛ ఇంధనం-సుస్థిర వృద్ధి వంటి అంశాలపై నిపుణులు తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. వ్యాపార సంస్థల మధ్య కొత్త ఒప్పందాలు, భాగస్వామ్యాలను ప్రోత్సహించేందుకు 400కు పైగా బిజినెస్ టు బిజినెస్ (బీటుబీ), ప్రభుత్వాలతో పరిశ్రమల సంప్రదింపుల కోసం బిజినెస్ టు గవర్నమెంట్ (బీటుజీ) సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సదస్సు ద్వారా ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతికి కొత్త ఊపు వస్తుందని, రాష్ట్ర యువతకు అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ప్రభుత్వం ఆశిస్తోంది.

వరి ధాన్యం నిల్వకు ఆధునిక సైలోలు

మొదటి పేజీ తరువాయి

నిర్వహించిన సమావేశంలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమీక్షించారు. సైలోల నిర్మాణ, నిర్వహణ వ్యయాలు, నిధుల సమీకరణ, అద్దె చెల్లింపు అంశాలను అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు.తక్కువ వడ్డీకి ఆర్థిక సంస్థల నుంచి రుణాలు పొందే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. సైలోల నిర్మాణానికి అనువైన ప్రదేశాలను గుర్తించి, ఆర్థిక, సాంకేతిక నిపుణులతో సంప్రదించి ప్రతిపాదనలను త్వరితగతిన ఖరారు చేయాలని కోరారు. దాన్యాన్ని పెద్ద మొత్తంలో నిల్వ చేయగల భారీ ఉక్కు గిడ్డంగులే సైలోలు. ప్రతిపాదిత సైలోల్లో ధాన్యాన్ని తూకం వేసేందుకు తూకం వంతెనలు, తేమ, నాణ్యతను పరీక్షించేందుకు ప్రయోగశాల ఏర్పాటు చేస్తారు. ధాన్యంలోని మట్టి, చెత్త వంటి మలినాలను యంత్రాలతో తొలగిస్తారు. తేమ ఎక్కువగా ఉన్న ధాన్యాన్ని డ్రయర్లతో ఆరబెట్టి, సురక్షిత నిల్వకు అనువైన స్థాయికి తేమను తగ్గిస్తారు. ఆరబెట్టిన ధాన్యాన్ని యంత్రాలతో నేరుగా ఉక్కు సైలోల్లోకి తరలించి నిల్వ చేస్తారు. ఈ పద్ధతిలో గోనె సంచుల వినియోగం తగ్గుతుంది. నిల్వ సమయంలో ధాన్యం నాణ్యతను పరీక్షించేందుకు, పురుగుల బెడదను తప్పించేందుకు ఏర్పాట్లను చేస్తారు. సైలోల నిర్మాణానికి రెండు నమూనాలను పరిశీలిస్తున్నారు. మొదటి విధానంలో తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ గుర్తింపు పొందిన ఆర్థిక సంస్థల నుంచి రుణాలు సమీకరించి నేరుగా సైలోలను ఏర్పాటు చేస్తుంది. రెండో విధానంలో తొలిదశలో రాష్ట్రవ్యాప్తంగా గుర్తించే సుమారు 20 ప్రదేశాల్లో ప్రైవేటు సంస్థలను సైలోలు ఏర్పాటు చేసేలా ప్రోత్సహిస్తారు. ఈ విధానంలో ప్రైవేటు సంస్థలకు గిట్టుబాటు అయ్యేలా నిర్ణీత కాలానికి అద్దె చెల్లింపుల హామీ ఇచ్చే ప్రతిపాదనను పరిశీలిస్తున్నారు. సమీక్ష సమావేశంలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ ఎం. స్టీఫెన్ రవీంద్ర, అదనపు డైరెక్టర్ రోహిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టుల్లో నీళ్లన్నీ తాగేందుకే..

మొదటి పేజీ తరువాయి

అబద్ధాలు చెబుతారని, వారి మాటలు విని రైతులు నష్టపోవద్దని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వరి వంటి ఎక్కువ నీరు అవసరమయ్యే పంటల జోలికి వెళ్లకుండా

ఆరుతడి పంటలు సాగు చేయాలని కోరారు.మేడిగడ్డ నుంచి నీళ్లు ఎత్తిపోసుకోకపోవడం వల్లే ఆంధ్రప్రదేశ్‌కు నీళ్లు వెళ్తున్నాయన్న బీఆర్ఎస్ ఆరోపణల్లో నిజం లేదని సీఎం అన్నారు. మేడిగడ్డ బ్యారేజీలో 16 టీఎంసీల నీరు ఉంటేనే కన్నెపల్లి నుంచి ఎత్తిపోసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్లు దించే పరిస్థితి కూడా లేదన్నారు. బీఆర్ఎస్ అవినీతి వల్లే ఈ మూడు బ్యారేజీలు పనిచేయడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన దేవాదుల, వైఎస్సార్ ప్రారంభించిన ప్రాజెక్టులే ప్రస్తుతం రైతులకు, ఖమ్మం జిల్లాకు అండగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.పాలమూరు నుంచి గెలిచిన కేసీఆర్ భారీ బడ్జెట్ ఖర్చు చేసినా అక్కడి ప్రాజెక్టులను పూర్తి చేయలేదని రేవంత్ విమర్శించారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కనపెట్టి పేరు, స్థలం, అంచనాలు మార్చి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు బీఆర్ఎస్ పాలనలోనే కూలిపోయిందని ఆరోపించారు. వచ్చే డిసెంబరులో ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలకు స్పీకర్ అనుమతి కోరుతున్నామని, ఆ సమావేశాల్లో ఎల్‌నినో, కాళేశ్వరం అంశాలపై చర్చించేందుకు సిద్ధమని సవాల్ విసిరారు.కొడంగల్-నారాయణపేట-మక్తల్ ఎత్తిపోతల పథకం అంచనాలు పెంచడంపై కేటీఆర్ చేస్తున్న విమర్శలకూ సీఎం సమాధానమిచ్చారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కొడంగల్ ప్రాంతానికి ఏం చేశారని ప్రశ్నించారు. గతంలో ప్రాజెక్టుల కోసం భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు రూ.2 లక్షలు ఇచ్చేందుకు కూడా కేసీఆర్ ప్రభుత్వం ముందుకు రాలేదని ఆరోపించారు. తమ ప్రభుత్వం మాత్రం భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు రూ.20 లక్షల వరకు పరిహారం ఇస్తోందన్నారు. హైదరాబాద్-లగచర్ల ప్రాంతాన్ని ఢిల్లీ-నోయిడా తరహాలో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ముందుకెళ్తున్నామని, అక్కడ పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద కంపెనీలు వస్తున్నాయని తెలిపారు. హకీంపేటలో 250 ఎకరాల్లో ఎడ్యుకేషన్ హబ్ నిర్మిస్తున్నట్లు వెల్లడించారు.కేటీఆర్ వేషభాషలు మార్చుకున్నా ప్రజలు నమ్మరని రేవంత్ ఎద్దేవా చేశారు. గడ్డం పెంచుకున్నంత మాత్రాన తనలా మారలేరని వ్యాఖ్యానించారు. తాను మూడేళ్లుగా గంట కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నానని చెప్పారు. సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారని, అబద్ధాలు ప్రచారం చేస్తున్న కుటుంబాన్ని ప్రజలు బహిష్కరించాలని పిలుపునిచ్చారు.



పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రజా ప్రభుత్వం

రామాపురంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన మంత్రి జూపల్లి

కొల్లాపూర్,మన ప్రజాపక్షం:
పేద, మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు అన్నారు.కొల్లాపూర్ నియోజకవర్గంలోని రామాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు మంత్రి జూపల్లి కృష్ణారావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సొంత ఇల్లు ప్రతి పేద కుటుంబానికి ఒక కల అని, ఆ కలను నిజం చేసేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల ఫలాలు అందిస్తున్నామని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, గౌరవప్రదమైన జీవనానికి అవసరమైన సొంత నివాసాన్ని సమకూర్చుతున్నామని చెప్పారు. ఇళ్ల నిర్మాణాలు నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని మంత్రి కోరారు.ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, సమాన అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు.

ట్రంప్‌ను ఇకపై నమ్మలేం..

మొదటి పేజీ తరువాయి

ప్రమాదం జరిగినప్పుడు వెలువడే రేడియోధార్మిక అయోడిన్ నుంచి థైరాయిడ్ గ్రంథిని కాపాడుకోవడానికి ఈ మాత్రలు ఉపయోగపడతాయి. ఈ పరిణామం ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల తీవ్రతను తెలియజేస్తోంది.లండన్‌కు చెందిన 'ది టైమ్స్' పత్రిక కథనం ప్రకారం.. ఇరాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖకు చెందిన ఓ అధికారి ఈ విషయాన్ని ధ్రువీకరించారు. అణు కేంద్రాలకు రెండు నుంచి మూడు కిలోమీటర్ల పరిధిలో ఈ మాత్రలను పంపిణీ చేస్తున్నామని, ఇది యుద్ధ సమయాల్లో తీసుకునే ఒక సాధారణ చర్య అని ఆయన పేర్కొన్నట్లు ఆ పత్రిక తెలిపింది. "అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఇకపై నమ్మలేమని, ఆయన దాడులకు దిగే అవకాశం ఉంది" అని ఆ అధికారి వ్యాఖ్యానించినట్లు కథనంలో పేర్కొన్నారు.మరోవైపు, ఇరాన్ అణు కార్యక్రమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేందుకు అవసరమైతే మరిన్ని సైనిక చర్యలు చేపట్టే అంశాన్ని అమెరికా అధికారులు చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా అత్యంత పటిష్ఠమైన భద్రత కలిగిన 'పికాక్స్ మౌంటెన్' అణు కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకునే అవకాశంపై కూడా చర్చలు జరుగుతున్నాయి. దాడుల పునరుద్ధరణపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని స్వయంగా ట్రంప్ వ్యాఖ్యానించడం ఈ ఆందోళనలకు మరింత బలాన్నిచ్చింది.గతంలో ఇరు దేశాల మధ్య జరిగిన సైనిక దాడులు, ప్రతిదాడుల నేపథ్యంలో తాజా పరిణామాలు అంతర్జాతీయంగా ఆందోళన కలిగిస్తున్నాయి. ఇరాన్ అధికారికంగా ఖండించినప్పటికీ, అణు కేంద్రాల వద్ద అయోడిన్ మాత్రల పంపిణీ జరగడం.. సంభావ్య దాడి ముప్పును ఎదుర్కొనేందుకు ఆ దేశం ఎంత తీవ్రంగా సన్నద్ధమవుతోందో సూచిస్తోంది.



బాలింతలు పాలిచ్చే కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే

బాలింతలకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా



నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం:
నాగర్ కర్నూల్ బస్టాండ్ నాగర్ కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, నాగర్ కర్నూల్ కలెక్టరేట్ లో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలింతలు తమ చిన్నారులకు సురక్షితమైన ప్రాంతంలో సౌకర్యవంతంగా తల్లులు తమ చిన్నారులకు తల్లిపాలు అందించే కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి ప్రారంభించారు. ప్రయాణ సమయంలో బాలింతలు తమ శిశువులకు ఇబ్బందులు లేకుండా తల్లిపాలు అందించేందుకు ప్రత్యేక సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురావడం ఈ కేంద్రం ప్రధాన ఉద్దేశమని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి తెలిపారు.జిల్లా కలెక్టరేట్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, బస్టాండ్‌కు నిత్యం వివిధ ప్రాంతాల నుంచి ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ క్రమంలో చిన్నపిల్లలతో ప్రయాణించే తల్లులు, ముఖ్యంగా బాలింతలు, తమ శిశువులకు తల్లిపాలు అందించేందుకు సరైన సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటుంటారు. ఈ సమస్యను గుర్తించిన జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు బస్టాండ్‌లో ప్రత్యేక పాలిచ్చే కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కేంద్రం అందుబాటులోకి రావడంతో ప్రయాణ సమయంలో బాలింతలు తమ చిన్నారులకు ప్రశాంతమైన, సౌకర్యవంతమైన వాతావరణంలో తల్లిపాలు అందించేందుకు అవకాశం కలుగుతుంది. బహిరంగ ప్రదేశాల్లో బాలింతలు ఎదుర్కొనే అసౌకర్యాలను తగ్గించడంతో పాటు, తల్లులు మరియు శిశువుల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక సదుపాయాన్ని కల్పించడం ద్వారా మహిళలకు మరింత భరోసా కల్పించనుంది.తల్లిపాలు శిశువుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు ఎంతో ముఖ్యమైనవని, చిన్నారులకు తల్లిపాలు అందించేందుకు అనుకూలమైన వాతావరణం కల్పించడం అవసరమని పేర్కొన్నారు. ప్రజా రవాణా కేంద్రాల్లో మహిళలు, చిన్నారులకు అవసరమైన సౌకర్యాలను కల్పించడం ద్వారా వారి ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా మార్చేందుకు ఇటువంటి ఏర్పాట్లు దోహదపడతాయని తెలిపారు.జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం బాలింతలకు ఉపయోగకరంగా ఉంటుందని, కలెక్టరేట్, ఆస్పత్రి, బస్టాండ్‌కు వచ్చే మహిళలు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునీంద్ర,జిల్లా రెవెన్యూ అధికారి ఇన్చార్జి సంక్షేమ శాఖ అధికారి పాండు, ఆర్టీసీ డిఎం యాదగిరి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుప్రియ, మున్సిపల్ కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతు అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్రస్థాయి రైతు మేళా

తక్కువ నీటి వనరులతో అధిక దిగుబడులు సాధించడమే ప్రధాన ఉద్దేశం
ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన
నాగర్ కర్నూల్ జిల్లా నుంచి 2,500 మంది రైతులు
రైతుల సౌకర్యార్థం 50 ప్రత్యేక బస్సులు.. ప్రతి బస్సుకు ప్రత్యేక నోడల్ అధికారి
జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం:
వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చడం, రైతుల ఆదాయాన్ని పెంపొందించడం, సాగులో వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని క్షేత్రస్థాయిలో రైతులకు పరిచయం చేయడం లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రస్థాయి రైతు మేళాను నిర్వహిస్తోందని,ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ పరిస్థితులకు తక్కువ నీటి వనరులతో అధిక దిగుబడులు సాధించడం, సాగు ఖర్చులను తగ్గించుకోవడం, పంటల ఉత్పాదకతను పెంచుకోవడం, అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడంపై రైతులకు శాస్త్రీయ అవగాహన కల్పించేందుకు ఈ రైతు మేళా ప్రత్యేక వేదికగా నిలవనుందని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు.వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని హకీంపేట గ్రామంలో ఈ నెల 7, 8, 9 తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి రైతు మేళాను ఈ నెల 7వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొనేలా ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. ఇందులో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా నుంచి 2,500 మంది రైతులను ఎంపిక చేసి ఈ నెల 9వ తేదీన రైతు మేళాను రైతులు వీక్షించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు.వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న ప్రస్తుత సవాళ్లను అధిగమించడంతో పాటు, రైతులకు నూతన సాగు విధానాలపై అవగాహన కల్పించడం ఈ రైతు మేళా ప్రధాన ఉద్దేశమని, నీటి వనరుల లభ్యతను దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటితో పంటలు సాగు చేయడం, అధిక దిగుబడులు ఇచ్చే పంటల ఎంపిక, పంటల సాంద్రత పెంపు, శాస్త్రీయ సాగు పద్ధతుల అమలు, ఆధునిక వ్యవసాయ యంత్రాల వినియోగం వంటి అంశాలపై రైతులకు వివరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడం, రైతులకు ఆధునిక వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించడం, వ్యవసాయ ఉత్పత్తి పెంపు, రైతుల ఆదాయాభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ వెల్లడించారు.రైతు మేళా ద్వారా పొందిన విజ్ఞానాన్ని తమ వ్యవసాయ క్షేత్రాల్లో అమలు చేస్తూ, ఆధునిక సాంకేతికతతో తక్కువ నీటి వినియోగంతో అధిక దిగుబడులు సాధించి నాగర్ కర్నూల్ జిల్లాను వ్యవసాయ రంగంలో మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు రైతులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

ప్రజల జీవితాల్లో దీపావళి కొత్త వెలుగులు నింపాలి

దీపావళిని ఆనందోత్సాహాలతో, సురక్షితంగా జరుపుకోవాలి
ప్రతి ఇంటా సిరిసంపదలు వెల్లివిరియాలి
జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం:
చెడుపై మంచి,దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి అని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి ఎప్పుడూ విజయం సాధిస్తుందని, ప్రతి ఒక్కరూ ఇతరులకు మేలు చేసే ఆలోచనతో ముందుకు సాగాలని సూచించారు.ప్రజలందరి జీవితాల్లో కష్టాల కారుచీకట్లు తొలగిపోయి, చిరుదివ్వెల వెలుగుల వలే అనునిత్యం సుఖ సంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు.చిన్నా,పెద్ద తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకునే దీపావళి పండుగను ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తూ, ఇంటిల్లిపాది ఆనందంగా జరుపుకోవాలని అభిలషించారు.ఏ కాలంలోనైనా, ఎప్పటికైనా చెడుకు తావు ఉండదని, మంచి చేసే వారికి దైవ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందోత్సాహాలను నింపాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.అదేవిధంగా ప్రభుత్వం సూచించిన నిబంధనలను పాటిస్తూ, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా సురక్షితంగా దీపావళి వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ప్రజలకు సూచించారు.ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి ఇంటా సిరిసంపదలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని, కోటి ఆనంద దీపాలు వెలగాలని కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆకాంక్షించారు.



జ్యోతినాయక్ తండా గ్రామ ప్రజల భూముల పరిరక్షణ కోసం ముందడుగు

పదర,మన ప్రజాపక్షం:
గత కొన్ని రోజులుగా నిర్వహించిన సర్వేలో భాగంగా, అందించిన లేఖ ఆధారంగా మిగిలి ఉన్న సర్వే నంబర్లు 221, 227 పరిధిలో గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూములను రెవెన్యూ అధికారులు ఫారెస్ట్ శాఖ అధికారులకు అప్పగించిన నేపథ్యంలో ఆయా భూములకు సంబంధించి హద్దులు బౌండరీలు ఏర్పాటు చేసే ప్రక్రియ చేపట్టడం జరిగింది.ఈ విషయంపై స్పందించిన జ్యోతినాయక్ తండా గ్రామ సర్పంచ్ కృష్ణవేణి సాయిబాబు గ్రామ ప్రజలకు న్యాయం జరిగేలా, సాగు భూముల సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఫారెస్ట్ అధికారి వీరేష్ మరియు పదర మండల రెవెన్యూ అధికారి ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జ్యోతినాయక్ తండా గ్రామ ప్రజలు, జడ్పిటిసి రాంబాబు పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజల హక్కుల పరిరక్షణే మా లక్ష్యమన్నారు.ప్రజలకు న్యాయం జరిగే వరకు ప్రజల పక్షాన నిలబడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.



ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి జరుపుకోవాలంటున్న కాంగ్రెస్ ముందు ప్రభుత్వానికి పెండింగ్లో ఉన్న ఇందిరమ్మ బిల్లులు క్లియర్ చేయండి

నానావత్ రాజు నాయక్,సేవాలాల్ సేన పేట జిల్లా అధ్యక్షులు



నారాయణపేట, మన ప్రజాపక్షం
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసుకున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన బిల్లులు పూర్తిస్థాయిలో అందాయా? ఇళ్లు నిర్మించుకోవడానికి అప్పులు చేసి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న లబ్ధిదారుల పరిస్థితి ప్రభుత్వానికి కనిపించడం లేదా?ఒకవైపు ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి జరుపుకోవాలని ప్రచారం చేస్తున్నారు... మరోవైపు ఇళ్ల నిర్మాణాల కోసం అప్పులపాలైన పేద కుటుంబాలు బిల్లుల కోసం ఎదురుచూస్తున్నాయి.ఎంతో మంది పెద ప్రజల ఇల్లుకులగొట్టి నిరాశ్రయులని చేసిన ఈ ప్రభుత్వం ,ఇండ్లు కోల్పోయిన ప్రజలు దీపాలు ఎక్కడ పెట్టుకోవాలి కూడా ప్రభుత్వం చెప్పాలి.ఎంతో కష్టపడి కట్టుకున్న కలలు ఇండ్లను కూలగొట్టి ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని చెప్పేసి నిరాశ్రయులను చేసిన కరో?్కరమైన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.ఈ ప్రభుత్వానికి పేద ప్రజల ఇంట్లో దీపాలు అర్పడమే తెలుసు దీపాలు వెలిగించమని అడిగే హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు ముందు లబ్ధిదారుల పెండింగ్ బిల్లులు పూర్తిగా చెల్లించండి,పేదల అప్పుల బాధలు తీర్చండి ఆ తర్వాత ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి సంబరాల గురించి మాట్లాడండి!

తెలంగాణ తరఫున జాతీయ క్రికెట్ పోటీలకు నారాయణపేట విద్యార్థి



నారాయణపేట, మన ప్రజాపక్షం:
నారాయణపేటలోని శ్రీ సాయి జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థి మహ్మద్ అఫ్వాన్ ఎస్జీఎఫ్ జాతీయ స్థాయి అండర్-19 క్రికెట్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించేందుకు ఎంపికయ్యాడు. మధ్యప్రదేశ్లో జరగనున్న ఈ జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ జట్టు తరఫున అఫ్వాన్ పాల్గొననున్నాడు.ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి, తన క్రీడా నైపుణ్యాన్ని చాటుకున్న అఫ్వాన్ జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల కళాశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా శ్రీ సాయి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ అఫ్వాన్ను ప్రత్యేకంగా అభినందించి, జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్రానికి, నారాయణపేట జిల్లాకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఎన్డీసీఏ క్రికెట్ కోచ్ అజయ్ కూడా అఫ్వాన్ను అభినందించారు.ఈ విజయంపై కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.



నాగర్కర్నూల్ పట్టణంలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

పార్లమెంట్ అధికార ప్రతినిధి,
అడహక్ కమిటీ మెంబర్ రమేష్ కొప్పుల

నాగర్ కర్నూల్, మన ప్రజాపక్షం:
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు మున్సిపల్ చైర్మన్ నాగరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగర్కర్నూల్ పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా చేపడుతున్న అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు, రహదారులు మరియు డ్రైనేజీలకు ఆటంకం కలిగిస్తున్న కట్టడాలపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ తరపున కోరామన్నారు.పట్టణంలో కొన్ని ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని,ముఖ్యంగా రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకుని కొందరు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయన్నారు.మున్సిపల్ నిబంధనలను ఉల్లంఘిస్తూ నిర్మిస్తున్న భవనాలు, ఆక్రమణలకు గురవుతున్న ప్రభుత్వ స్థలాలు, రహదారులు, మురుగునీటి కాలువలను పరిశీలించి బాధ్యులపై చట్టప్రకారంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిబంధనలను అందరికీ సమానంగా అమలు చేయాలన్నారు.అదేవిధంగా పట్టణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అక్రమ ఆక్రమణలను తొలగించి, నాగర్కర్నూల్ పట్టణ అభివృద్ధికి మున్సిపల్ అధికారులు కృషి చేయాలని అన్నారు.ఈ సమస్యలపై తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా అధ్యక్షులు బాలకృష్ణ,సుబ్బారెడ్డి, దివాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరపాలి
మంత్రి జూపల్లి కృష్ణారావు



కొల్లాపూర్,మన ప్రజాపక్షం:
ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి న్యాయం చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేయడం, ఒక శాఖ నుంచి మరో శాఖకు పంపిస్తూ దాటవేత ధోరణి అవలంబించడం సహించేది లేదని హెచ్చరించారు. కోడేరు మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజా వినతుల పరిష్కారంలో వివిధ శాఖల పనితీరును సమీక్షించారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించకుండా సరైన విచారణ జరపకుండా పరిష్కరించినట్లు చూపించడం లేదా పరిష్కారంలో జాప్యం చేయడంపై మంత్రి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా కొల్లాపూర్ ఆర్డీఓ బన్సీలాల్, కోడేరు తహసీల్దార్ పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఎందుకు వస్తోందని అధికారులను ప్రశ్నించారు.ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రాధాన్యత అని, అధికారులు కేవలం అర్జీలు స్వీకరించి రికార్డుల్లో నమోదు చేయడంతో తమ బాధ్యత ముగిసినట్లు భావించరాదని అన్నారు. ప్రతి ఫిర్యాదుపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, వాస్తవాలను నిర్ధారించి, అర్హులకు న్యాయం చేయాలని ఆదేశించారు.కోడేరు మండలంలో వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 395 ప్రజా వినతులు అందినట్లు సమీక్షలో వెల్లడైంది. శాఖల వారీగా పరిశీలిస్తే రెవెన్యూ శాఖకు 62, వ్యవసాయ శాఖకు 4, ఆర్డబ్ల్యూఎస్ అండ్ ఎన్కు 22, విద్యాశాఖకు 4, డీఆర్డీఓకు 14, దేవాదాయ శాఖకు 11, మహిళా శిశు సంక్షేమ శాఖకు 5, గృహ నిర్మాణ శాఖకు 21, నీటిపారుదల శాఖకు 29, పంచాయతీరాజ్ శాఖకు 116, విద్యుత్ శాఖకు 14, ఆర్టీసీకి 8, ఇతర శాఖలకు 85 వినతులు అందాయి.వీటిలో 210 వినతులు ఇంకా విచారణ, పరిష్కార దశలో ఉన్నట్లు పేర్కొన్నారు. రెవెన్యూ శాఖలో 25, పంచాయతీరాజ్ శాఖలో 73, ఇతర శాఖల్లో 45 వినతులు పెండింగ్లో ఉన్నట్లు వెల్లడైంది.ప్రజల నుంచి వచ్చిన వినతులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని, ముఖ్యంగా భూ సమస్యలు, తాగునీరు, రహదారులు, విద్యుత్, సాగునీరు, ఇళ్ల నిర్మాణం వంటి మౌలిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి సూచించారు. ప్రజా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తోందని, అదే బాధ్యత అధికార యంత్రాంగంలోనూ కనిపించాలని మంత్రి అన్నారు. ప్రతి వినతికి సంబంధించి తీసుకున్న చర్యలు, పరిష్కారానికి పట్టే సమయం, పెండింగ్లో ఉండటానికి గల కారణాలను స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకోవాలని, అవసరమైతే సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యలకు పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే ఇబ్బందులు లేకుండా అధికారులు చొరవ తీసుకోవాలని, ప్రజలకు మెరుగైన పాలన అందించడమే లక్ష్యంగా మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారుల పనితీరును సమీక్షిస్తామని మంత్రి తెలిపారు.జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ అధికారులు జవాబుదారితనంతో,బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడంతో పాటు, వారి అవసరాలను గుర్తించి సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ప్రజలు తమకు ఎదురయ్యే భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, ఇతర ప్రభుత్వ సేవలకు సంబంధించిన సమస్యలను రాతపూర్వకంగా సంబంధిత అధికారులకు అందజేయాలని కలెక్టర్ కోరారు. ప్రజలు సమర్పించిన వినతులపై అధికారులు స్పందించకపోయినా, సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగినా, సంబంధిత అధికారులు పట్టించుకోకపోయినా తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రజల నుంచి అందిన ప్రతి వినతిని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య స్వభావాన్ని గుర్తించి, అవసరమైన విచారణ చేపట్టి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు.ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, వారి అవసరాలను గుర్తించి సమస్యలను పరిష్కరించడం అధికారుల ప్రధాన బాధ్యత అని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య అనుసంధానంగా ప్రభుత్వ ఉద్యోగులు విధులు నిర్వహించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై సానుకూలంగా స్పందించాలని.ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పెంపొందించడం లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆదేశించారు.అనంతరం "మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి పండుగ" అనే రూపొందించిన పోస్టర్ను రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్లు అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాల్లో దీపావళి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకునేలా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ప్రాధాన్యతను గుర్తించాలని వారు ఈ సందర్భంగా సూచించారు.

పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం


'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' వేడుకల్లో మంత్రి జూపల్లి
గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలకు రెండో
విడత ఇళ్ల మంజూరు పత్రాల అందజేత



కొల్లాపూర్,మన ప్రజాపక్షం
:ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేద కుటుంబాల జీవితాల్లో భరోసా నింపుతోందని పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలోని కోడేరు మండల కేంద్రంలో 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారు ఆది బక్కమ్మ ఇంట్లో ఆమె కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి జూపల్లి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. వారికి నూతన వస్త్రాలు అందజేసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. సొంతింటిలో పండుగ జరుపుకుంటున్న లబ్ధిదారుల ఆనందంలో పాలుపంచుకున్నారు. అనంతరం గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన ప్రొసీడింగ్ కాపీలను మంత్రి జూపల్లి అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. తొలి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేయగా, ఇప్పటివరకు 2,25,000 ఇళ్ల నిర్మాణం పూర్తయింది. మరో 1.90 లక్షల ఇళ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.40 వేల కోట్ల వ్యయంతో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను నిరంతరాయంగా కొనసాగిస్తున్నట్లు చెప్పారు.లబ్ధిదారులకు మంజూరైన ఆర్థిక సహాయాన్ని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమచేస్తూ పారదర్శకంగా పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.నిరుపేద కుటుంబాలకు సొంతింటిని సమకూర్చడం ద్వారా వారి జీవితాల్లో స్థిరత్వం, భద్రత కల్పించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, నాగర్కర్నూల్ జిల్లా హౌసింగ్ పీడీ గోపాల్ నాయక్, వనపర్తి జిల్లా హౌసింగ్ పీడీ విఠోభా తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ జైలు నుంచే పోటీ..
నెల్లూరులో వైసీపీ నేత జడ్పీటీసీగా ఘనవిజయం


ఏపీ స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల్లో ఎన్నో ఆసక్తికరమైన, అనూహ్యమైన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలో నెల్లూరు జిల్లాలో వెలువడిన ఒక ఫలితం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల ప్రచారంలో ఒక్కరోజు కూడా పాల్గొనకుండా, జైలు గోడల మధ్య రిమాండ్ ఖైదీగా ఉంటూ ఒక అభ్యర్థి అఖండ విజయం సాధించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది.వివరాల్లోకి వెళితే.. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని పెళ్లకూరు జడ్పీటీసీ స్థానానికి వైసీపీ తరఫున కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి పోటీ చేశారు. అయితే, ఆయన ఒక హత్యాయత్నం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ ప్రస్తుతం నెల్లూరు సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ కారణంగా నామినేషన్ దాఖలు చేసిన తర్వాత ఆయన ఎన్నికల ప్రచారంలో ప్రత్యక్షంగా పాల్గొనే అవకాశం లేకుండా పోయింది.ఈ క్లిష్ట పరిస్థితుల్లో ఆయన గెలుపు బాధ్యతలను కుటుంబ సభ్యులు తమ భుజాలపై వేసుకున్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో, ప్రతి ఇంటికి కాలినడకన వెళ్లి ఓటర్లను కలిశారు. సత్యనారాయణ రెడ్డిపై ఉన్న కేసుల గురించి



వివరిస్తూ, ఆయనకు స్థానికంగా ఉన్న పలుకుబడిని, ప్రజా సంబంధాలను గుర్తు చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఆయన గెలుపు కోసం అహర్నిశలు శ్రమించారు.కుటుంబ సభ్యుల కష్టం, సత్యనారాయణ రెడ్డికి క్షేత్రస్థాయిలో ఉన్న బలమైన ప్రజా మద్దతు ఫలించాయి. తాజాగా వెలువడిన ఎన్నికల ఫలితాల్లో ఆయన తన సమీప టీడీపీ అభ్యర్థిపై ఏకంగా 1,719 ఓట్ల భారీ ఆధిక్యంతో గెలుపొందారు. సాధారణంగా అభ్యర్థులు రేయింబవళ్లు ప్రజల్లో ఉండి, విస్తృతంగా ప్రచారం చేస్తేనే గెలుపు సాధ్యమయ్యే నేటి రాజకీయాల్లో, జైలులో ఉండి కూడా ఇంతటి ఘనవిజయం సాధించడం ఒక అరుదైన ఘటనగా రాజకీయ విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు.

దీపావళి పండుగ విశిష్టతపై ప్రత్యేక కథనం






మన ప్రజాపక్షం డెస్క్:భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందేవి భారతీయుల పండుగలు. వాటిలో ఆనంద ఉత్సహలతో జాతి, కుల, మత, వర్గ విబేదాలను విస్మరించి సమాఖ్యంగా జరుపుకునే పండుగే దివ్యదీప్తుల దీపావళీ.జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభవాలి. నరకాసురుడు అనే రాక్షసుడిని సంహరించిన మరుసటిరోజు అతడి పీడ వదిలిన ఆనందములో ప్రజలు దీపావళి చేసుకుంటారని పురాణాలూ చెబుతున్నాయాన్నారు.అలాగే లంకలోని రావణుడిని సంహరించి శ్రీరాముడు సతీసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినప్పుడు కూడా ప్రజలు ఆనందోత్సవాల మధ్య దీపావళిని జరుపుకున్నారని రామాయణం చెబుతుందన్నారు. చీకటిని పారద్రోలుతు వెలుగులు తెచ్చే పండుగగా, విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటున్నారన్నారు.దీపమాలికల శోభతో వెలుగోందే గృహంగాణలు, ఆనంద కోలాహలతో వెళువేరిసే ఆబలా గోపాలం నూతనవస్త్రాల రెపరె పలు, పిండివంటల ఘుమఘుమలు, బాణాచంచా చప్పట్లు ఈ దివ్య దీపావళి సోయగాలు. ఈ పండుగ ప్రతియోట ఆశ్వీజ అమావాస్యరోజు బహుళ చతుర్థశి దీన్ని నరక చతురుదసిగా జరుపుకుంటారు.

ఛతుర్థసి:- అప్పటి నరకాసురుడు లోకాకంఠకుడై చేస్తున్న అధర్మకృత్యలను అరి కట్టడానికి సత్యబామా సమేతంగా తరలివెల్తాడుశ్రీకృష్ణుడు. వారిమధ్యన జరిగిన భీకర సంగ్రామములో భూదేవి అంశ అయినా సత్యబామా శరఘాతాలకు మరణిస్తాడు నరకుడు. తన పుత్రున్ని పేరైనా కలకాలం నిలిచిండేలా చేయమని సత్యబామా ప్రార్థించడంతో ఆ రోజు నరక చతుర్థశిగా పిలువబడుతుందని వరం ప్రసాదిస్తాడు శ్రీకృష్ణుడు.నరకాసురుని పీడవిరగడైం దని సంతోషములో ఆ మరుసటిరోజు ప్రజలు సంబరాలు జరుపుకుంటారన్నారు. ఈ సంబరాలు జరుపుకునే రోజు అమావాస్య కావడంతో చీకటిని పార ద్రోలుతూ ప్రజలు దీపాల తోరణాలు వెలిగించి బాణాసంచా కాల్చి వేడుకలు చేసుకుంటారన్నారు. కాల క్రమములో అదే దీపావళి పర్వదినంగా మారిందని అన్నారు.

దీపాలంకరణ :-

దీపం జ్యోతి పరబ్రహ్మ దీపం సర్వత మెహపం దీపేన సాధ్యతే సర్వం సంధ్య దీప స్తుతే.దీపజ్యోతిని పరబ్రహ్మ స్వరూపంగా మనో వికాసానికి, ఆనందానికి, నవ్వులకు, సజ్జనత్వానికి, సద్గుణ సంపత్తికి నిదర్శనంగా భావిస్తారన్నారు. మహిళా మనులంతా ఆశ్వియుజ బహుళ చతుర్దశి నుండి కార్తీక మాసంతో సంధ్య సమయంలో మట్టి ప్రమిదలలో దీపాలను వెలిగిస్తారన్నారు. చివరకు ఈ దీపాలను ముత్తైదువులు కార్తీక పౌర్ణమికి సముద్ర స్నానాలు ఆచరించి జీవ నదులలో వదులుతారన్నారు. ఇవి సౌభాగ్యానికి, సౌశీలానికి, సౌజన్యానికి ప్రతీకలుగా భావిస్తారన్నారు. పైగా ఈ దీపావళి శరద్ రుతువులో రావడం విశేషం అన్నారు. మనోనిచ్చలతకు, సుఖశాంతులకు అనువైన కాలమిది. దీపాల పండుగ అయిన రోజున మహాలక్ష్మి పూజను జరుపుకోవడానికి ఓ విశిష్టత ఉందన్నారు. పూర్వము దుర్వాస మహర్షి ఒక మారు దేవేంద్రుని ఆతిథ్యానికి సంతోషించి ఒక మహిమాన్వితమైన హారాన్ని ప్రసాదించారన్నారు. ఇంద్రుడు దానిని తిరస్కార భావంతో తన వద్దనున్న ఐరావృతం అనే ఏనుగు మెడలో వేస్తాడు. ఆది హ రాన్ని కాలితో తొక్కేస్తుంది.అది చూసిన దుర్వాసునుడు ఆగ్రహం చెంది దేవేంద్రుని శాపిస్తాడు.తప్ప ఫలితంగా దేవేంద్రుడు రాజ్యమును కోల్పోయి, సర్వసంపదలు పోగొట్టుకొని దిక్కుతోచక శ్రీహరిని ప్రార్థిస్తాడు. ఈ పరిస్థితిని గమనించిన శ్రీ మహా విష్ణువు దేవేంద్రుని ఒక జ్యోతిని వెలిగించి దానిని శ్రీ మహాలక్ష్మి స్వరూపంగా తలచి పూజించమని చూసిస్తారన్నారు. దానికి తృప్తి చెందిన లక్ష్మీదేవి అనుగ్రహంతో తిరిగి త్రిలోకాధిపత్యాన్ని , సర్వసంపదలను పొందాడని పురాణాలు చెప్తాయన్నారు.ఆ సమయంలో శ్రీమహావిష్ణువు చెంతనే ఉండే మహాలక్ష్మి దేవిని ఇంద్రుడు ఇలా ప్రశ్నించాడన్నారు. తల్లి నీవు కేవలం శ్రీహరి వద్దనే ఉండటం న్యాయమా? నీ భక్తులను కరుణించవా,? అంటూ అంటాడు. దీనికి ఆ మాత సమాధానం ఇస్తూ త్రిలోకాధిపతి నన్ను త్రికరణ శుద్ధిగా ఆరాధించే భక్తులకు వారి వారి అభిష్టాలకు అనుగుణంగా మహర్షులకు మోక్ష లక్ష్మి రూపంగా, విజయాన్ని కోరే వారికి విజయలక్ష్మిగా,విద్యార్థులు నన్ను ఆరాధిస్తే విద్యాలక్ష్మిగా, ఐశ్వర్యాన్ని కోరి ఆరాధించే వారికి ధనలక్ష్మిగా,వారి సమస్త కోరికలు నెర వేర్చే వరలక్ష్మి శ్రీదేవిగా ప్రసన్న రాలవుతానని సమాధానం ఇచ్చిందన్నారు. అందుచేత దీపావళి రోజున మహాలక్ష్మిని పూజించేవారికి సర్వ సంపదలు చేకూర్తాయని విశ్వాసమన్నారు.దీపావళి రోజు ఉదయం నుంచి పిల్లలు,పెద్దలు బాణ సంచాలను కాలుస్తూ తమ ఆనందాన్ని తెలియజేస్తూ పండుగను ఆనంద ఉత్సవాలతో జరుపుకుంటారన్నారు



మంతటి నారాయణ,జాతీయ
ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, అచ్చంపేట

ప్రశ్నించే గొంతుకలను అరెస్టులతో అణచివేస్తారా?

దూదిమెట్ల బాలరాజు యాదవ్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం
ప్రశ్నిస్తే అక్రమ కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తారా?
కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌పై చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు ఉన్నాయా?
తెలంగాణలో అప్రకటిత ఎమర్జెన్సీ పాలన కొనసాగుతోంది
ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా?
దూదిమెట్ల బాలరాజు యాదవ్‌ను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలి
జనగామ ఎమ్మెల్యే, డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి

జనగామ, మన ప్రజాపక్షం:
తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల మాంసాభివృద్ధి కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు దూదిమెట్ల బాలరాజు యాదవ్‌ను అక్రమంగా అరెస్టు చేయడాన్ని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజే శ్వర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తూ, కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలను ఆధారాలతో సహా నిలదీస్తున్నందుకే బాలరాజు యాదవ్‌పై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని ఆయన పేర్కొన్నారు.ప్రశ్నించే గొంతుకలను అణచివేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. రాష్ట్రంలో ప్రజాపాలన పేరుతో నిర్బంధాలు, అణిచి వేతలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై కేసులు నమోదు చేస్తూ అరెస్టులకు పాల్పడటం నిరంకుశ పాలనకు నిదర్శనం. కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌పై చేస్తున్న ఆరోపణలకు ఏమైనా ఆధా రాలు ఉన్నాయా? ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తూ, వాటిని ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.రాహుల్ గాంధీ దేశమంతా రాజ్యాంగ పరిరక్షణ గురించి మాట్లాడుతున్నారు. మరి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న తెలంగాణలో రాజ్యాంగ హక్కులు, భావప్రకటనా స్వేచ్ఛకు భంగం కలుగుతుంటే ఎందుకు స్పందించడం లేదు? రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతుంటే రాహుల్ గాంధీకి కనిపించడం లేదా? ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రశ్నించే వారిని అరెస్టు చేయడమేనా? అని పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు.ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికీ ఉంది. ఆ హక్కును కాలరాస్తూ రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడటం సరికాదు.



దూదిమెట్ల బాలరాజు యాదవ్‌పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి, ఆయనను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

జనగామ బైపాస్ రహదారి సమీపంలో శ్రీ తాను నాయక్ విగ్రహ ఏర్పాటు ప్రతిపాదనపై నిబంధనల ప్రకారం పరిశీలన చేయాలి

సుప్రీంకోర్టు ఆదేశాలు, ప్రభుత్వ ఉత్తర్వులు,రహదారి భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలి
జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

జనగామ, మన ప్రజాపక్షం:
జనగామ పట్టణ ప్రవేశ మార్గంలోని హైదరాబాద్-హనుమకొండ రహదారి (బైపాస్, జాతీయ రహదారి)పై నందన గార్డెన్స్ ఎదురుగా బంజారా కమ్యూనిటీ ఆధ్వర్యంలో శ్రీ తాను నాయక్ విగ్రహం ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనపై శుక్రవారం, సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విగ్రహాల ఏర్పాటు విషయంలో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు, సుప్రీంకోర్టు ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం రహదారులు, ఫుట్‌పాత్‌లు, ప్రజా వినియోగ ప్రదేశాల్లో విగ్రహాలు (లేదా) ఇతర నిర్మాణాల ఏర్పాటుకు అనుమతి లేదని తెలిపారు.అలాగే, సుప్రీంకోర్టు ఎస్ఎల్‌పీ (సి) నెం.8519/2006, తేదీ 18-01-2013లో ఇచ్చిన ఆదేశాల మేరకు, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.18, తేదీ 18-02-2013 ప్రకారం ప్రభుత్వ రహదారులు, ఫుట్‌పాత్‌లు, రహదారి పక్క స్థలాలు, ఇతర ప్రజా వినియోగ ప్రదేశాల్లో విగ్రహాలు (లేదా) నిర్మాణాల ఏర్పాటుకు ఎలాంటి అనుమతులు మంజూరు చేయరాదని గుర్తుచేశారు.విగ్రహం ఏర్పాటు చేయదలచిన స్థలానికి సంబంధించిన ఖచ్చితమైన జీపీఎస్ కో-ఆర్డినేట్లు, విగ్రహం కొలతలు, నిర్మాణ సామగ్రి, అంచనా వ్యయం, నిధుల సమీకరణ వివరాలు, నిర్మాణ రూపకల్పన చేసిన నిపుణుల వివరాలు, తదితర అంశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రతిపాదిత స్థలం రహదారి కాజ్ వేకు వెలుపల ఉందా, ట్రాఫిక్ రాకపోకలకు, వాహనదారుల దృష్టి పరిధికి ఎలాంటి ఆటంకం కలుగుతుందా, డ్రైనేజీ వ్యవస్థకు (లేదా) భూగర్భ యుటిలిటీలకు ఇబ్బందులు ఏర్పడతాయా అనే అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నివేదిక అందించాలని సూచించారు.రోడ్లు, భవనాల శాఖ, మున్సిపల్ శాఖ, రెవెన్యూ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు సంబంధిత రికార్డులు, క్షేత్రస్థాయి పరిశీలన నివేదికలతో సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు.సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులు, సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణయం తీసుకునే వరకు ప్రతిపాదిత స్థలంలో విగ్రహం ఏర్పాటు చేయరాదని, ఎలాంటి నిర్మాణ పనులు ప్రారంభించరాదని స్పష్టం చేశారు.ఈ సమీక్ష సమావేశంలో మునిసిపల్ చైర్పర్సన్ కడకంచి బాలమణి, బంజారా కమ్యూనిటీ చైర్మన్ డా. లక్ష్మీ నారాయణ నాయక్, ఆర్డీఓ గోపీరాం, మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ రెడ్డి, డిటీడీఓ హసీనా బేగం, తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



చీకట్లను తొలగించి..ప్రతి ఇంటా ఆనందాల వెలుగులు నిండాలి..!

జనగామ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



జనగామ, మన ప్రజాపక్షం:
దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని జనగామ నియోజకవర్గ ప్రజ లందరికీ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి, చీకటిపై వెలుగు సాధించిన విజయా నికి ప్రతీకగా నిలిచే దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, సాను కూల ఆలోచనలు, సంతోషాలను నింపాలని ఆకాంక్షించారు.ఈ పండుగ వెలుగులు ప్రతి ఇంటా వెల్లివిరియాలని, ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు నిండాలని కోరుకున్నారు. కుటుంబాల మధ్య ప్రేమానురాగాలు, సమా జంలో ఐకమత్యం, సోదరభావం పరిఢవిల్లాలని పేర్కొన్నారు.జనగామ నియోజకవర్గం అభివృద్ధి బాటలో మరింత ముందుకు సాగాలని, ప్రజల ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరి ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ నియోజక వర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

జనగామలో భారీ పరిశ్రమలు, టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేయాలి

'ఎక్స్' ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నాగరత్న సేవా సంఘం విజ్ఞప్తి



జనగామ, మన ప్రజాపక్షం:
జనగామ జిల్లాలో భారీ పరిశ్రమలు మరియు టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేసి, స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ నాగరత్న సేవా సంఘం అధ్యక్షుడు బిర్రు ఇస్తారీ మరియు బిర్రు కిషన్ కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి సామాజిక మాధ్యమం 'ఎక్స్' (ట్విట్టర్) ద్వారా విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలోని జనగామ జిల్లా చాలా కాలంగా పారిశ్రామిక రంగానికి దూరంగా ఉండిపోవడంతో స్థానిక యువత ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజువారీ జీవనం కోసం జిల్లాకు చెందిన వేలాది మంది కూలీలు, యువకులు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు వలస వెళ్ళి కూలి పనులు చేసుకోవాల్సి వస్తోందని తెలిపారు. హైదరాబాద్, రంగారెడ్డి పరిసర ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధి వేగంగా జరుగుతున్నప్పటికీ, వెనుకబడిన జనగామ జిల్లాలో మాత్రం పరిశ్రమల ఏర్పాటు ఆశించిన స్థాయిలో లేదని వారు పేర్కొన్నారు. ప్రత్యేక చొరవ తీసుకొని జనగామలో భారీ పరిశ్రమలు, టెక్స్టైల్ పార్క్ నెలకొల్పడంతో పాటు నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇచ్చి స్థానిక పరిశ్రమల్లోనే ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వాలను కోరారు.?జనగామ జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని, ఇక్కడ పరిశ్రమలు తెరిస్తే వలసలు తగ్గడమే కాకుండా వేలాది కుటుంబాలకు ఆర్థిక ఊరట లభిస్తుందని వారు విన్నవించారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి జనగామ జిల్లా సమగ్ర అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



జనగామలో బిజెపి ఆధ్వర్యంలో మేధావుల సదస్సు

జనగామ, మన ప్రజాపక్షం:
జనగామ పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ అధ్యక్షతన మేధావుల సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూల వీరేందర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా తుళ్ల వీరేందర్ గౌడ్ మాట్లాడుతూ సర్ కు సంబంధించిన ప్రక్రియ ఎన్నికల కమిషన్కు సంబంధించిన అంశం అని దేశంలో సుమారుగా 13 కోట్ల 39 లక్షల మంది ఎలాంటి ఆధారము అడ్రస్ లేకుండా ఓటరుగా నమోదయి ఉన్నారని దాంట్లో వేల మంది చనిపోయిన ఓట్లు కూడా అదే విధంగా కొనసాగుతున్నాయని కొన్నిచోట్ల ఒక వ్యక్తికి రెండు ఓట్లు నమోదయి ఉన్నాయని పాకిస్తాన్ బంగ్లాదేశ్ మయన్మార్ ప్రాంతాల నుంచి చొరబాటుదారులు ప్రవేశించి దేశాన్ని విచ్ఛిన్నకరం చేయాలని ప్రయత్నం చేస్తున్నాయని వీరికి కాంగ్రెస్ పార్టీ నాయకులు అండగా నిలుస్తున్నారని ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని తప్పకుండా అక్రమ చొరబాటుదారులను గుర్తించి ఎన్నికల కమిషన్ ఓట్లు తొలగిస్తుందని ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత మేధావులు పౌరులు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆరుట్ల దశమంత రెడ్డి రాష్ట్ర నాయకులు కే వి ఎల్ ఎన్ రెడ్డి ఉడుగుల రమేష్ శివరాజ్ యాదవ్ బల్ల శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు తోకల ఉమారాణి ఐలోని అంజిరెడ్డి జిల్లా ఎన్నికల అధికార ప్రతినిధి పెద్దోజు జగదీష్ మైలా మచ్చ జిల్లా అధ్యక్షు రాలు జీవనజ్యోతి గణపురం కుమారాని కళ్యాణి దూసరి శివకృష్ణ తుడుముల అనిల్ వివిధ మండలాల అధ్యక్షులు మోర్చా అధ్యక్షులు మేధావులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు



మానసిక వికలాంగ చిన్నారులతో దీపావళి వేడుకలు జరుపుకున్న ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ, మన ప్రజాపక్షం:
దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని హనుమకొండ మల్లికాంబ మనోవికాస కేంద్రానికి చెందిన మానసిక దివ్యాంగ చిన్నారులతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి దీపావళి వేడుకలు జరుపుకున్నారు. ఈరోజు హనుమకొండ కనకదుర్గ కాలనీలోని వారి నివాసంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరిని చిన్నారులు కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య ,ఎమ్మెల్యే కడియం శ్రీహరి చిన్నారులను ఆప్యాయంగా పలకరించారు. చిన్నారులకు స్వయంగా స్వీట్లు తినిపించి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

వరంగల్ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ డా. కడియం కావ్య



జనగామ, మన ప్రజాపక్షం:
దీపావళి పండుగను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రజలతో పాటు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరికీ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.చెడుపై మంచి, చీకటిపై వెలుగు, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటామని పేర్కొన్నారు. దీపావళి దీపాల వెలుగులు ప్రతి ఇంటా ఆనందం, ఆప్యాయత, సిరిసంపదలను నింపాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ఈ పర్వదినం ప్రజల జీవితాల్లో నూతన ఆశలు, సరికొత్త వెలుగులు నింపాలని, ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు కలగాలని కోరుకున్నారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ మరింత ప్రగతిపథంలో పయనించాలని ఆకాంక్షించారు.పండుగ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటూనే పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, కాలుష్యాన్ని తగ్గించేలా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా చిన్నారులు బాణసంచా కాల్చే సమయంలో తల్లిదండ్రులు, పెద్దలు అప్రమత్తంగా ఉండి తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని కోరారు.వెలుగుల పండుగ దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఉత్సాహాన్ని, సానుకూలతను నింపాలని, రాష్ట్ర ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా, సురక్షితంగా పండుగను జరుపుకోవాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆకాంక్షించారు.



జీడికల్ రామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలి

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ, మన ప్రజాపక్షం:
జనగామ జిల్లా జీడికల్ శ్రీ వీరాచల రామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలను గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యంత వైభవంగా నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన వసతులు కల్పించాలని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు. లింగాల ఘనపూర్ మండలం జీడికల్ లోని ఆలయ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జనగామ నుండి జీడికల్ వరకు ఎనిమిది కోట్ల రూపాయలతో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులతో పాటు ఆలయ ప్రాంగణంలో చేపట్టిన సీసీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్, కమ్యూనిటీ టాయిలెట్స్ వంటి అభివృద్ధి పనులన్నింటినీ నవంబర్ 20 నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఆలయ చరిత్ర ప్రజలకు తెలిసేలా ఏర్పాట్లు చేయాలని, బ్రహ్మోత్సవాలు జరిగే నవంబర్ 23 నుండి డిసెంబర్ 5 వరకు తాగునీరు, శానిటేషన్ వంటి సదుపాయాలు నిరంతరం అందేలా చూడాలని ఆర్డీవో గోపీరామ్ తో పాటు ఇతర అధికారులకు సూచించారు. ఈ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

గ్రామీణ ప్రాంతం నుంచి అంతర్జాతీయ పరిశోధనా రంగంలో ప్రతిభ చాటిన వశపాక అనిల్

పట్టుదల, కృషితో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి
ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి

జనగామ,మన ప్రజాపక్షం:
గ్రామీణ ప్రాంతం నుంచి ఎదిగి అంతర్జాతీయ స్థాయి పరిశోధనా రంగంలో తన ప్రతిభను చాటుతూ అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్న రాయపర్తి మండలం తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన వశపాక అనిల్‌ను పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్వినీ రెడ్డి అభినందించారు.తిరుమలాయపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వశపాక కుమారస్వామి – వినోద దంపతుల రెండవ కుమారుడైన వశపాక అనిల్, ప్రతిష్టాత్మకమైన వరల్డ్ కాంగ్రెస్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ -- 2026 సదస్సులో ఏఐజీ ఆసుపత్రి తరపున ఇన్వెస్టిగేటర్ అవార్డు ప్రజెంటేషన్‌కు ఎంపికై, ప్రథమ బహుమతిని సాధించడం గ్రామానికి, ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి స్వయంగా తిరుమలాయల్లిలోని అనిల్ నివాసానికి వెళ్లి ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.
గ్రామీణ ప్రాంతం నుంచి అంతర్జాతీయ స్థాయి పరిశోధనా వేదికపై ప్రతిభను చాటడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టుదల, కష్టపడి పనిచేసే తత్వం ఉంటే గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా అంతర్జాతీయ స్థాయికి ఎదగవచ్చని అనిల్ నిరూపించారని అన్నారు. ఉన్నత విద్యను అభ్యసిస్తూ పరిశోధనా రంగంలో మరిన్ని విజయాలు సాధించాలని, భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనిల్ సాధించిన విజయం నిరుద్యోగ యువతకు,విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని పేర్కొన్నారు. యువత తమ లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. అనిల్ భవిష్యత్తు ప్రయాణంలో తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.తమ గ్రామానికి చెందిన యువకుడు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం పట్ల గ్రామస్థులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. అనిల్‌ను అభినందిస్తూ ఎమ్మెల్యే స్వయంగా ఇంటికి వచ్చి సన్మానించడం పట్ల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ లక్ష్యాల సాధనలో జిల్లాల పనితీరు మెరుగుపడాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు
జనవరి మొదటి వారంలోగా సమగ్ర శిక్ష, పీఎం శ్రీ నిధుల వినియోగం గరిష్ట స్థాయికి చేరాలి
మార్చి నెలాఖరు నాటికి విబిజిరాంజి ద్వారా 12 కోట్ల పనిదినాల కల్పన లక్ష్యం
వేసవి కాలం ముగిసే వరకు తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఇసుక, సిమెంట్ రాయితీలను లబ్ధిదారులకు అందించాలి
కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో జిల్లా పనితీరును మెరుగుపరచాలి
విద్య శాఖ పని తీరు, ఇందిరమ్మ ఇళ్లు, తాగు నీటి సరఫరా, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎస్

జనగామ, మన ప్రజాపక్షం:
ప్రభుత్వ లక్ష్యాల సాధనలో జిల్లాల పనితీరు మెరుగుపడాలని, విద్య,విబిజిరాంజి పథకం, చేయూత పింఛన్ల పరిశీలన ప్రక్రియ, తాగునీటి సరఫరా, గృహ నిర్మాణ శాఖకు సంబంధించిన అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు.శుక్రవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం, లక్ష్యాల సాధనపై సీఎస్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఈ వీడియో సమావేశానికి హాజరయ్యారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్, పీఎం శ్రీ పథకాల నిధుల వినియోగాన్ని పూర్తి స్థాయిలో చేపట్టాలని సీఎస్ సూచించారు. జనవరి మొదటి వారంలోగా ఈ రెండు పథకాల నిధుల వ్యయాన్ని గరిష్టంగా 100 శాతానికి చేరేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అదనపు నిధులు విడుదల చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.సమగ్ర శిక్ష అభియాన్, విబిజిరాంజి పథకాలను సమన్వయం చేసుకుంటూ రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు, విద్యాసంస్థల్లో అదనపు తరగతి గదులు, అవసరమైన మరుగుదొడ్లు, ఇతర మరమ్మతు పనులు చేపట్టాలని సూచించారు.అన్ని పాఠశాలలను అధికారులు తరచూ సందర్శించి, అక్కడి సమస్యలను గుర్తించి, వెంటనే పరిష్కరించాలని సూచించారు. విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, మధ్యాహ్న భోజనం, అల్పాహార పథకాలు అన్ని పాఠశాలల్లో నాణ్యతతో అమలయ్యేలా చూడాలని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత

వేసవి కాలం ముగిసే వరకు తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి జిల్లాలో జిల్లా తాగునీటి కమిటీలను ఏర్పాటు చేయాలని, ఈ కమిటీల్లో జిల్లా పంచాయతీ అధికారి, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు సభ్యులుగా ఉండాలని తెలిపారు.జిల్లా కమిటీ ప్రతి వారం సమావేశమై తాగునీటి సరఫరా పరిస్థితిని సమీక్షించాలని, నవంబర్ నెలాఖరులోగా మండల స్థాయిలో కూడా కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.నవంబర్ 15వ తేదీలోగా చేతిపంపులు, బోర్ పంపులు,



బహిరంగ బావులు, తదితర తాగునీటి మౌలిక సదుపాయాలకు అవసరమైన మరమ్మతులు పూర్తి చేయాలని సూచించారు. నవంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి తాగునీటి సరఫరాలోని సమస్యలను గుర్తించి పరిష్కరించాలని, రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు.

విబిజిరాంజి ద్వారా నాణ్యమైన పనులు చేపట్టాలి

విబిజిరాంజి పథకం అమలుపై మాట్లాడుతూ నవంబర్ నెలలో ప్రస్తుతం రోజుకు సగటున 5.5 లక్షల మంది కూలీలు పనులు పొందుతున్నారని తెలిపారు. గత రెండేళ్లతో పోలిస్తే ఉపాధి కల్పనలో గణనీయమైన పురోగతి సాధించామని పేర్కొన్నారు. గత సంవత్సరాల్లో నవంబర్ నెలలో సగటున 25 వేల మందికి మాత్రమే పనులు కల్పించగా, ప్రస్తుతం రోజుకు దాదాపు 5.5 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు.విబిజిరాంజి ద్వారా చేపట్టే పనులు నాణ్యతతో ఉండాలని, మార్చి నెలాఖరు నాటికి 12 కోట్ల పనిదినాల లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా చేరవేయాలని, సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వ పనితీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. అవసరమైన కొత్త సోషల్ మీడియా ఖాతాలను ప్రారంభించి, తగిన హ్యాష్‌ట్యాగ్‌లతో ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

దీపావళి పండుగను పురస్కరించుకుని ప్రభుత్వం ప్రారంభించిన “మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి” కార్యక్రమంలో భాగంగా పూర్తయిన అన్ని ఇందిరమ్మ ఇళ్లకు కొత్త లోగోతో కూడిన స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. కొత్తగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లలో నిర్వహించే వేడుకలను సోషల్ మీడియా ఖాతాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతలో ఇప్పటివరకు కేవలం 43 వేల ఇళ్లకు మాత్రమే మంజూరు చేయడం జరిగిందని, ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీలతో కలెక్టర్లు సమన్వయం చేసుకుంటూ ఇళ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సిమెంట్ బస్తాను రూ.230 చొప్పున సరఫరా చేయాలని, ఒక్కో బస్తాపై లబ్ధిదారుడికి రూ.100 ప్రయోజనం కలుగుతుందని, మొత్తం సుమారు రూ.50 వేల వరకు ప్రయోజనం అందే అవకాశం ఉందని తెలిపారు. సబ్సిడీ సిమెంట్ బస్తాల ద్వారా లబ్ధిదారులకు కలిగే ప్రయోజనం పూర్తిస్థాయిలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో జనగామ జిల్లా మంచి పనితీరు.. కలెక్టర్‌ను అభినందించిన సీఎస్

జిల్లాలో 5,223 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, 4,183 ఇళ్ల నిర్మాణాలు పూర్తి

ఇసుక కొరత లేకుండా స్థానికంగా ఇసుక సేకరణకు చర్యలు.. టోకెన్ విధానం అమలు

ప్రతి వారం ఒక్కో ఏఈకి 20 ఇళ్ల కేటాయింపు.. ఒక్కో దశ పురోగతి స్థాయికి తీసుకురావాలి

జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరిస్తూ జిల్లాలో మొత్తం 5,223 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 4,183 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసినట్లు తెలిపారు.జిల్లాలో ఇసుక కొరత లేదని, స్థానికంగా ఇసుక లభ్యతను గుర్తించేందుకు 6 నుంచి 7 ప్రాంతాలను ఎంపిక చేసినట్లు వివరించారు. ఇసుక సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా టోకెన్ విధానాన్ని కూడా అమలు చేసినట్లు తెలిపారు.ఇళ్ల నిర్మాణాల పురోగతిని వేగవంతం చేసేందుకు క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తూ, ప్రతి వారం సమీక్ష ద్వారా నిర్మాణాల పురోగతిని పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి వారం ఒక్కో ఏఈకి 20 ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడంతో పాటు, బేస్‌మెంట్ స్థాయిలో ఉన్న ఇళ్లను పైకప్పు స్థాయికి తీసుకువచ్చేలా లక్ష్యాలను నిర్దేశించినట్లు తెలిపారు.ఈ లక్ష్యాల సాధన కోసం ప్రత్యేకంగా అంతర్గత డ్యాష్ బోర్డును రూపొందించి, దాని ద్వారా ప్రతి ఇంటి నిర్మాణ పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా జిల్లాలో ఇళ్ల నిర్మాణాల పురోగతిపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హర్షం వ్యక్తం చేస్తూ, జనగామ జిల్లా మంచి పనితీరు కనబరిచిందని జిల్లా కలెక్టర్ ను ప్రశంసిస్తూ, ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో పనులను కొనసాగించాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ పీఎం శ్రీ పాఠశాలల్లో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. అలాగే జిల్లాలోని 15 పీఎం శ్రీ పాఠశాలల్లో ఒక్కో పాఠశాలకు 200 పుస్తకాల చొప్పున గ్రంథాలయానికి పుస్తకాల సెట్లను అందించాలని తెలిపారు.పాఠశాలల్లోని గ్రంథాలయాల్లో విద్యార్థులకు విజ్ఞానాన్ని పెంపొందించే ఎన్‌సైక్లోపీడియాలు, అట్లాస్‌లు, ఇంగ్లీష్ పుస్తకాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. నోబెల్ బహుమతి పొందిన సాహిత్య రచయితల పుస్తకాలు, మ్యాన్ బుకర్ ప్రైజ్, మ్యాన్ బుకర్ ఇంటర్నేషనల్ అవార్డు పొందిన రచయితల పుస్తకాలతో పాటు ప్రముఖుల జీవిత చరిత్రలు, స్వీయ జీవిత చరిత్రలను, ప్రముఖ రచయితల పుస్తకాలతో విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించేలా పుస్తకాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. అదనంగా ఇంగ్లీష్ పుస్తకాలను సమకూర్చాలని సూచించారు.పీఎం శ్రీ పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, వచ్చే వారం నాటికి పనుల పురోగతిపై స్పష్టమైన నివేదిక అందించాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థులను ప్రోత్సహించేలా ప్రతీ 45 రోజులకు ఒకసారి పరీక్షలు నిర్వహించాలని, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, ఐప్యాడ్‌లను బహుమతులుగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో వ్యక్తిగత ఇంకుడు గుంతలు,బోర్ వెల్ రీఛార్జ్ నిర్మాణాలు, పంట కుంటల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అదే విధంగా భూసేకరణ ప్రక్రియలో పెండింగ్ అంశాలను పరిష్కరించాలన్నారు.ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. చేయూత పింఛన్లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పరిశీలన ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జలసిరి పథకం కింద జిల్లాలో పనుల గ్రౌండింగ్‌లో రాష్ట్రంలో మూడో స్థానంలో ఉన్నప్పటికీ, పనుల పూర్తిపై ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లాలని సూచించారు. వాటిని త్వరగా పూర్తి చేసి, నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పీ సీఈవో బాలరామ రావు, డీఆర్డీఓ భాస్కర్, విద్యా శాఖ ఏడీ శ్రీనివాస్, మిషన్ భగీరథ (ఇంట్రా) ఈఈ శ్రీకాంత్, మిషన్ భగీరథ (గ్రిడ్) ఈఈ సూర్య, ఎస్‌డీసీ పులిరాజు ఉండ్రాజ్వరపు, తదితరులు పాల్గొన్నారు.

పుస్తక ప్రదర్శనను ప్రారంభించిన ఎంపీ డా.కడియం కావ్య

జనగామ, మన ప్రజాపక్షం:జాతీయ పుస్తక వారోత్సవాలను పురస్కరించుకుని హనుమకొండలోని అశోక కాంప్లెక్స్‌లో ఉన్న నవచేతన బుక్ హౌస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మీడియాతో మాట్లాడుతూ.. పుస్తకం మనిషికి మంచి నేస్తమని, జీవితాంతం జ్ఞానాన్ని అందించే గొప్ప సంపద అని అన్నారు. పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం, ఆలోచనా శక్తి, సృజనాత్మకత పెంపొందడంతో పాటు సమాజం పట్ల అవగాహన, జీవితాన్ని చూసే దృక్పథం మెరుగుపడుతాయని పేర్కొన్నారు.నేటి డిజిటల్ యుగంలో సెల్‌ఫోన్లు, సామాజిక మాధ్యమాల ప్రభావం పెరుగుతున్నప్పటికీ పుస్తక పఠనానికి ఉన్న ప్రాధాన్యత ఏమాత్రం తగ్గలేదని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత ప్రతిరోజూ కొంత సమయాన్ని పుస్తక పఠనానికి కేటాయించాలని సూచించారు. పుస్తకాలు కేవలం సమాచారాన్ని అందించడమే కాకుండా మనిషిలో నైతిక విలువలు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని జీవితంలో ఒక అలవాటుగా మార్చుకోవాలని, తల్లిదండ్రులు కూడా పిల్లలకు చిన్ననాటి నుంచే పుస్తకాలు చదివే అలవాటును నేర్పించాలని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య సూచించారు. ఇలాంటి పుస్తక ప్రదర్శనలు పాఠకుల్లో పఠనాసక్తిని పెంపొందించడంతో పాటు రచయితలు, సాహితీవేత్తలు, పాఠకులకు మంచి వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నవచేతన బుక్ హౌస్ నిర్వాహకులను అభినందిస్తూ, పుస్తక పఠన సంస్కృతిని ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.అనంతరం పుస్తక ప్రదర్శనలో ఏర్పాటు



చేసిన వివిధ విభాగాలను ఎంపీ డాక్టర్ కడియం కావ్య సందర్శించి, పలు రకాల పుస్తకాలను ఆసక్తిగా పరిశీలించి, నచ్చిన పలు పుస్తకాలను స్వయంగా కొనుగోలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, సీనియర్ జర్నలిస్టులు, గడ్డం కేశవమూర్తి, గడ్డం రాజిరెడ్డి, వల్లాల వెంకటరమణ, వేణుమాధవ్, తోట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేపట్టాలి

జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట, మన ప్రజాపక్షం:
ఈ నెల 8వ తేదీన నారాయణపేట జిల్లా కోస్గి పట్టణంలో నిర్మించిన సర్ సి.వి. రామన్ సైన్స్ మ్యూజియం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి విచ్చేయనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అధికారులను ఆదేశించారు.ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో భాగంగా శనివారం కోస్గి పట్టణంలోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్‌లో ఏఎస్ఎల్ (అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ లైజన్) సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను మాట్లాడుతూ కొడంగల్ నుంచి కోస్గి పట్టణానికి ముఖ్యమంత్రి ప్రయాణించే రహదారి మార్గంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఇరుకైన రహదారులు, కీలక కూడళ్లు, రద్దీ ప్రాంతాలను గుర్తించి అవసరమైన చోట్ల రహదారి మరమ్మతులు, పారిశుద్ధ్య పనులు, బ్యారికేడింగ్ తదితర ఏర్పాట్లను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ముఖ్యమంత్రి ప్రయాణించే మార్గంలో రహదారులకు ఇరువైపులా ఎలాంటి అవరోధాలు లేకుండా చూడాలని, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ తమకు కేటాయించిన బాధ్యతలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు.

ముఖ్యమంత్రి పర్యటనలో భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కొడంగల్ నుంచి కోస్గి పట్టణానికి వచ్చే రహదారి మార్గంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఇరుకైన రోడ్లు, మలుపులు, కూడళ్ల వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని, ముఖ్యమంత్రి కాన్వాయ్ రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ముందస్తు ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.ముఖ్యమంత్రి ప్రయాణించే మార్గంలో ప్రజలు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు అనధికారికంగా భద్రతా పరిధిలోకి రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.అవసరమైన ప్రాంతాల్లో సెక్యూరిటీ బ్యారికేడ్లు ఏర్పాటు చేసి, ప్రవేశ మార్గాల వద్ద పటిష్టమైన నిఘా ఉంచాలని పోలీసు అధికారులను ఆదేశించారు.ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ముందస్తు ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టాలని, అత్యవసర వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలని ఎస్పీ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, ఏ ఎస్ ఎల్ (ఐఎస్ డబ్ల్యూ) ఎస్పీ రామచందర్, డీఎస్పీ నర్సిరెడ్డి, నారాయణపేట డీఎస్పీలు నల్లపు లింగయ్య, మహేశ్, కోస్గి తహసీల్దార్ కల్యాణి, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఎంపీడీవో శ్రీధర్, సంబంధిత పోలీసు, రెవెన్యూ, రోడ్లు భవనాల శాఖల అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

మధ్యాహ్ననికే వెళ్లిపోతున్న పంచాయతీ కార్యదర్శులు.. పట్టించుకోని ఉన్నతాధికారులు

గ్రామాల్లో సంక్షేమ పథకాల అమలుపై ప్రభావం...ప్రజలకు తప్పని ఇబ్బందులు

పదర,మన ప్రజాపక్షం:గ్రామ పంచాయతీ కార్యాలయాల నిర్వహణపై పర్యవేక్షణ కొరవడిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్యదర్శులు సమయపాలన పాటించకుండా విధులకు గైర్హాజరవుతున్నారని, కొన్ని చోట్ల మధ్యాహ్ననికే కార్యాలయాలకు తాళాలు పడుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో వివిధ పనుల కోసం పంచాయతీ కార్యాలయాలకు వచ్చే ప్రజలు గంటల తరబడి వేచి చూసి వెనుదిరగాల్సిన పరిస్థితి నెలకొంటోంది.తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు, గ్రామస్థాయి సేవలు ప్రజలకు సకాలంలో అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో లేకపోవడంతో దరఖాస్తులు, ధ్రువపత్రాలు, పారిశుద్ధ్యం, పన్నులు తదితర పనుల కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.పంచాయతీ కార్యాలయాల పనితీరును



పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు బాగా ఉన్నాయి. ఎవరికి వారే ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కార్యాలయాల పనివేళలను కచ్చితంగా అమలు చేయడంతో పాటు, విధులకు గైర్హాజరయ్యే సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. పంచాయతీ కార్యాలయాల్లో సమయపాలన తప్పనిసరి



అని,కార్యదర్శులు విధులకు సక్రమంగా హాజరై ప్రజలకు అందుబాటులో ఉండాలి. కార్యాలయాలు మధ్యాహ్ననికే మూసివేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తే పరిశీలించి, బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, గ్రామస్థాయి సేవలు ప్రజలకు సకాలంలో అందేలా చర్యలు చేపడతాం అని ఎంపిడిఓ తెలిపారు.

వెలుగు లేని దీపావళి!?

"వెలుగుల పండగ దీపావళి, కానీ ఆ వెలుగు ప్రతి పేదవాడి గడప చేరుతుందా?"

మన ప్రజాపక్షం డెస్క్:
అసలు దీపావళి అంటే ఏంటి?చరిత్రలో, పురాణాల్లో ఎన్నో కథలు ఉన్నాయి అవన్నీ నిజమో కల్పితమో ఏదైనా కావచ్చు కానీ అసలు దీపావళి అంటే "చీకట్లను చీల్చి వెలుగును పంచడం" అని అర్థం.ఇక్కడ చీకట్లు అంటే వెలుగు లేని చోటు మాత్రమే కాదు,అభివృద్ధికి నోచుకోకుండా ఇంకా అంధకారంలో, అజ్ఞానంలో కూరుకుపోయిన బ్రతుకులు అని కూడా చెప్పుకోవచ్చు...దీపావళి అంటే అందరికీ దీపాల కాంతులు, టపాసులు,మిఠాయిలు, కోలాహలం, కేరింతలు ఇవే కనిపిస్తాయి...కానీ ఒక్కసారి బలహీనపడిన బ్రతుకుల **దీపావళి ఎలా ఉంటుందో ఎప్పుడైనా ఆలోచించారా...?**

1. సిరిగలవారి దీపావళి:అడుగడుగునా వెలుగులతో అంగరంగ వైభవంగా దీపాలు...కళ్ళు చెదిరే కొత్త బట్టలు...నోరురించే తీపి మిఠాయిలు... పచ్చని తోరణాలతో ప్రతి గడప మురిసిపోతుంది...ప్రతి ఇల్లు పూలవనంలా అలంకరించుకుంటుంది...వయ్యారాలు ఒలికే వాకిలి సయ్యాటలాడుతుంది.

2. పేదవాడి దీపావళి:పండగ అనగానే ఒడ్డున కొట్టుమిట్టాడే చేపలాంటి జీవితాలు ఎన్నో ఉన్నాయి...రెక్కలు ముక్కలు చేసుకున్నా ఇల్లు గడవడమే కష్టంగా మారిన బ్రతుకులు అవి...కొత్త బట్టలు తెస్తాడేమో అని భార్య ఎదురుచూస్తూ ఉంటుంది...టపాసులు, మిఠాయిలు తెస్తాడేమో అని పిల్లల ఆనందం...పసి హృదయాల కోర్కెలు తీర్చలేక కుమిలిపోయే ఒక తండ్రి...పూల తోరణాల కోసం ఎదురు చూసే ఇంటి గడప...ఇలా పండగ అనగానే ఆశలు, అవసరాల నడుమ ఓ తండ్రి పడే ఆవేదన అంతా ఇంతా కాదు...ఇవన్నీ తట్టుకుని, ఉన్నదానితో సర్దుకుని, కుటుంబంతో కలిసి పండగ రోజును సంతోషంగా జరుపుకుని ముందుకు సాగిపోవాలని ఉన్నా.

పండగ రోజు కూడా పనికి వెళ్లాల్సిన బ్రతుకులు ఎన్నో!

అందరికీ దీపావళి ఒకేరోజు వచ్చినా, ఒకేలా ఉండకపోవడానికి కారణం ఏంటి?

దానికి కారణం విలువలు. కష్టపడి పని చేసే వారికి విలువ ఇవ్వకుండా చిన్న చూపు చూస్తూ, వారి కష్టానికి తగిన ప్రతిఫలం ఇవ్వకపోవడం.పెట్టుబడులు పెట్టే వారు క్రింది స్థాయి కార్మికుల శ్రమతో లాభాలు పొందుతూ, ఇంకా అందనంత ఎత్తుకు ఎదుగుతున్నారు కానీ ఆ ఎదుగుదలలో కార్మికుల శ్రమకు తగిన గుర్తింపు దక్కుతోందా?కింది స్థాయి కార్మికుల శ్రమ వల్లే మనం ఈ స్థాయిలో నిలబడగలిగాం. మన ఎదుగుదలలో వారి కష్టం కూడా ఉందని గుర్తించి, దీపావళి రోజు మనం వెలిగించే దీపాలు కొన్నిగంటల్లో ఆరిపోతాయి. కానీ ఒక మనిషి కష్టానికి తగిన విలువ దక్కితే, ఒక కుటుంబానికి కడుపునిండా తిండి దొరికితే, ఒక తండ్రి తన పిల్లల చిన్న కోరిక తీర్చలేక బాధపడాల్సిన పరిస్థితి మారితే... ఆ వెలుగు ఆ ఇంట్లో చాలాకాలం ఉంటుంది. వారి శ్రమకు తగిన ప్రతిఫలం అందించిన నాడు ప్రతి ఇంట్లోనూ సంతోషం వెల్లివిరుస్తుంది. ప్రతి ఒక్కరి కడుపు నిండిన నాడు, ప్రతి ఇల్లు ప్రతిరోజూ దీపావళి పండగను జరుపుకుంటుంది.

వ్యాసకర్త,బండిగారి సందీప్





శనీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

శని త్రయోదశి సందర్భంగా తైలాభిషేకం

ఝరాసంగం, నవంబర్ 07,
సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ దత్తగిరి క్షేత్రంలోని శ్రీ శని ఘాట్‌లో శని త్రయోదశి సందర్భంగా శనివారం శ్రీ శనీశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు, తైలాభిషేకం నిర్వహించారు. వేదమంత్రాల నడుమ పూజా కార్యక్రమాలు జరగగా, భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్ భక్తులకు ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హన్మంతరావు పాటిల్, వేణుగోపాల్ రెడ్డి, కాంట్రాక్టర్ రాజు పటేల్ (గాణగాపూర్), కర్ణాటక రాష్ట్రంలోని గాణగాపూర్ మాజీ సర్పంచ్ లక్ష్మణ్, సిద్ధు, దత్తు, సంతోష్, శంకర్, రాములు, వెంకట్ రెడ్డి, అంజన్న తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కాంగ్రెస్ నాయకుల దీపావళి సంబరాలు

పెద్దచెల్మెడలో లబ్ధిదారుల ఇళ్ల వద్ద పండుగ వేడుకలు

మునిపల్లి, నవంబర్ 07, :
సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం పెద్దచెల్మెడ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్ల వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలిసి పండుగ సంబరాల్లో పాల్గొని వారికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేస్తోందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. పండుగలు ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషం, వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలతో కలిసి పండుగలు జరుపుకోవడం ద్వారా ఆత్మీయత, సోదరభావం, సామాజిక ఐక్యత మరింత బలపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఎం. సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మునిపల్లి మండల అధ్యక్షుడు సతీష్ కుమార్, మాజీ ఎంపీపీ రాంరెడ్డి పటేల్, పెద్దచెల్మెడ గ్రామ సర్పంచ్ రాధాబాయి జోషి, హౌసింగ్ పీడీ చలపతి రావు, ఎంపీడీఓ అంజయ్య, ఏఈ హిమాన్షు, పంచాయతీ కార్యదర్శి వాణి, ఉపసర్పంచ్ ఇబ్రహీం, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



హాస్టల్‌లో విద్యార్థి మృతి..

సమగ్ర విచారణకు నవోదయ సిద్ధార్థ డిమాండ్

తల్లిదండ్రులతో కలిసి పాఠశాల సందర్శన..

పోలీసులకు నిష్పక్షపాత దర్యాప్తు విజ్ఞప్తి

నవంబర్ 7 (జహీరాబాద్):
జహీరాబాద్ నియోజకవర్గంలోని హుమనాపూర్ గ్రామానికి చెందిన మెత్రి సాయి కృష్ణ బాటసింగారం మహాత్మా జ్యోతిబా ఫూలే బీసీ సంక్షేమ పాఠశాల హాస్టల్‌లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం బాధాకరమని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ చైర్మన్ నవోదయ సిద్ధార్థ అన్నారు.శనివారం మృతుడి తల్లిదండ్రులతో కలిసి పాఠశాలను సందర్శించిన ఆయన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులతో మాట్లాడి ఘటన వివరాలను సేకరించారు. అనంతరం పోలీస్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్. రాజును కలిసి అన్ని కోణాల్లో నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని కోరారు.విద్యార్థి మృతికి గల కారణాలను గుర్తించి, బాధ్యులెవరైనా ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బాధిత కుటుంబానికి అండగా నిలిచి న్యాయం చేయాలని, హాస్టళ్లలో విద్యార్థుల భద్రతకు మరిన్ని చర్యలు తీసుకోవాలని నవోదయ సిద్ధార్థ కోరారు.

'వృషకర్మ' నుంచి 'స్వాగ్ ఆఫ్ అర్జున్' పాట విడుదల..స్టైలిష్ లుక్‌లో నాగచైతన్య

అక్కినేని నాగచైతన్య కథానాయకుడిగా దర్శకుడు కార్తీక్ దండు తెరకెక్కిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'వృషకర్మ'. మైథలాజికల్ థ్రిల్లర్, అడ్వెంచర్ అంశాల కలయికతో రూపొందుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ఆసక్తి నెలకొంది. దీపావళి కానుకగా చిత్రబృందం తొలి లిరికల్ సాంగ్ 'స్వాగ్ ఆఫ్ అర్జున్'ను విడుదల చేసింది. నవంబర్ 7న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ పాటలో నాగచైతన్య సరికొత్త స్టైలిష్ లుక్‌లో ఆకట్టుకున్నారు.ఈ సినిమాలో అర్జున్ పాత్రలో కనిపించనున్న చైతన్య.. పాటలో తన యాటిట్యూడ్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిత్రానికి అజనీష్ బి.లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. 'కాంతార', 'విరూపాక్ష' చిత్రాలతో తనదైన సంగీతంతో ఆకట్టుకున్న ఆయన ఈ సినిమాకూ స్వరాలు సమకూరుస్తున్నారు. పాటకు అభినవకవి సాహిత్యం అందించారు.నాగచైతన్య సరసన మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుండగా.. 'లాపతా లేడీస్' ఫేమ్ స్పర్శ్ శ్రీవాస్తవ ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారు. రగుల్ డి.హెరియన్ సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్, శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైన్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. భారీ సెట్లు, గుహల నేపథ్యంలో సాగే విజువల్ ఎపిసోడ్స్ సినిమాలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.బాపినీడు సమర్పణలో శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నాగచైతన్య కెరీర్‌లో భారీ ప్రాజెక్టుల్లో ఒకటిగా రూపొందుతున్న 'వృషకర్మ' డిసెంబర్ 4న పలు భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.



SPORTS



రజత్ పాటిదార్‌కు మరో అరుదైన అవకాశం..

స్పోర్ట్స్ డెస్క్:
టీమిండియా యువ ఆటగాడు రజత్ పాటిదార్‌కు మరో అరుదైన అవకాశం లభించింది. మధ్యప్రదేశ్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీకి మధ్యప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్(ఎంసీఏ) తమ జట్టును ప్రకటించింది. 15 మంది సభ్యులతో కూడిన జట్టుకు స్టార్ ప్లేయర్ రజత్ పాటిదార్ నాయకత్వం వహిస్తాడని ఎంసీఏ తెలిపింది. కాగా ఈ జట్టులో అనుభవజ్ఞులైన ఆటగాళ్లతో పాటు యువ ప్లేయర్లకు ఎంసీఏ చోటిచ్చింది.ఐపీఎల్ స్టార్లు అనికేత్ వర్మ, ఆవేశ్ ఖాన్, సారాంశ్ జైన్ తదితరులు మధ్యప్రదేశ్ జట్టులో ఉన్నారు. గతంలో రజత్ పాటిదార్ సారథ్యంలోనే మధ్యప్రదేశ్ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీని సొంతం చేసుకుంది. మరోసారి అదే ఫలితాన్ని పునరావృతం చేయాలని పట్టుదలగా ఉంది. ఇక ఎలైట్ గ్రూప్-'సి'లో ఉన్న మధ్యప్రదేశ్.. తమ తొలి చండీగఢ్ వేదికగా తమ తొలి మ్యాచ్‌లో కేరళతో తలపడుతుంది. కాగా రజత్ పాటిదార్ ఐపీఎల్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టుకు 2025లో తొలిసారి టైటిల్ అందించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది కూడా అతడి సారథ్యంలోనే ఆర్సీబీ మరోసారి ట్రోఫీని ముద్దాడింది. మధ్యప్రదేశ్‌కు టైటిల్ అందించడం ద్వారా ఆర్సీబీ కెప్టెన్‌గా పాటిదార్ అవకాశాన్ని అందిపుచ్చుకున్న సంగతి తెలిసిందే.

మధ్యప్రదేశ్ జట్టు:
రజత్ పాటిదార్ (కెప్టెన్), అంకుశ్ సింగ్, అక్షత్ రఘువన్షీ, హర్ష్ గావిల్ (వికెట్ కీపర్), అనికేత్ వర్మ, రితిక్ టడా, అపూర్వ్ ద్వివేది (వికెట్ కీపర్), సారాంశ్ జైన్, కుమార్ కార్తికేయ సింగ్, శివం శుక్లా, శివాంగ్ కుమార్, ఆవేశ్ ఖాన్, త్రిపురేశ్ సింగ్, రాహుల్ బతామ్, మంగేశ్ యాదవ్.

మిలింద్‌కు హైదరాబాద్ పగ్గాలు

: సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీలో బరిలోకి దిగే హైదరాబాద్ జట్టును హెచ్‌సీఏ ప్రకటించింది. ఈనెల 14వ తేదీ నుంచి ఈ టోర్నీ జరగనుంది. హైదరాబాద్ సారథిగా సీవీ మిలింద్, వైస్ కెప్టెన్‌గా అభిరథ్ రెడ్డి నియమితులయ్యారు. వీరితో పాటు తన్మయ్, అమన్, హిమతేజ, రాహుల్ రాధేష్ (వికెట్ కీపర్), సాయి ప్రజ్ఞయ్ (వికెట్ కీపర్), భవేష్, గణేష్, తనయ్ త్యాగరాజన్, ప్రణవ్, వేద్ రెడ్డి, రక్షణ్ రెడ్డి, అజయ్, నిషాంత్, రాహుల్ బుద్ధి, హర్షిత్‌కు జట్టులో చోటు లభించింది. స్టాండ్ బైలుగా వైష్ణవ్, సాయి వికాస్, దినేష్, ఆశీష్, అనికేత్ రెడ్డి ఎంపికయ్యారు.

ఐపీఎల్‌లో సంచలన ట్రేడ్.. పంజాబ్‌కు హార్దిక్, ముంబయికి అర్ష్‌దీప్!

ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందు కీలక ఆటగాళ్ల బదిలీకి రంగం సిద్ధమైంది. టీమిండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా పంజాబ్ కింగ్స్ (పంజాబ్ కింగ్స్) జట్టులోకి వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఈ ట్రేడింగ్‌లో భాగంగా ఎడమచేతి వాటం పేసర్ అర్ష్‌దీప్ సింగ్ ముంబయి ఇండియన్స్‌కు చేరనున్నాడు. ఈ బదిలీకి సంబంధించిన ప్రాథమిక పత్రాల ప్రక్రియ పూర్తయినట్లు ఐపీఎల్ వర్గాలు తెలిపాయి. అయితే బీసీసీఐ, ఐపీఎల్ పాలక మండలి నుంచి అధికారిక ఆమోదం రావాల్సి ఉంది. ఆ తర్వాతే ఆటగాళ్ల బదిలీతో పాటు లావాదేవీకి సంబంధించిన తుది మొత్తాన్ని ప్రకటించనున్నారు.నవంబర్ 17న ఆటగాళ్ల రిటెన్షన్ గడువు ముగియనున్న నేపథ్యంలో పాండ్యాను జట్టులోకి తీసుకునేందుకు పంజాబ్ కింగ్స్ ఆసక్తి చూపినట్లు గతంలో వార్తలు వచ్చాయి. రాజస్థాన్ రాయల్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్ వంటి జట్లను వెనక్కి నెట్టి పంజాబ్ ఈ ఒప్పందం దిశగా ముందడుగు వేసినట్లు సమాచారం. తొలుత ఈ ట్రేడింగ్‌లో వికెట్ కీపర్ బ్యాటర్ విష్ణు వినోద్ పేరు కూడా ఉన్నప్పటికీ, తాజా ఒప్పందంలో అతడికి చోటు లేదని ఐపీఎల్ వర్గాలు స్పష్టం చేశాయి.ఈ బదిలీతో ముంబయి ఇండియన్స్‌తో హార్దిక్ పాండ్యా రెండో విడత ప్రయాణానికి తెరపడనుంది. 2024 సీజన్‌కు ముందు గుజరాత్ టైటాన్స్ నుంచి అతడిని ముంబయి నగదు ఒప్పందంలో తీసుకుంది. రోహిత్ శర్మ స్థానంలో జట్టు సారథ్య బాధ్యతలు అప్పగించింది. అయితే ఆశించిన ఫలితాలు రాలేదు. 2024లో పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచిన ముంబయి, 2025లో ప్లేఆఫ్స్‌కు చేరింది. 2026 సీజన్‌లో తొమ్మిదో స్థానంతో సరిపెట్టుకుంది. హార్దిక్ కెప్టెన్సీలో ఆడిన 39 మ్యాచ్‌ల్లో ముంబయి 15 విజయాలు, 24 పరాజయాలు నమోదు చేసింది.మరోవైపు అర్ష్‌దీప్ సింగ్ 2019 నుంచి పంజాబ్ కింగ్స్‌తో కొనసాగుతున్నాడు. ఆ జట్టు తరఫున నిలకడగా రాణించడం ద్వారా భారత జట్టులో చోటు



సంపాదించాడు. ప్రస్తుతం న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌లో ఆడుతున్న అర్ష్‌దీప్.. టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా కొనసాగుతున్నాడు. హార్దిక్, అర్ష్‌దీప్ ఇద్దరూ 2024, 2026 టీ20 ప్రపంచకప్‌లు గెలిచిన భారత జట్టులో సభ్యులుగా ఉన్నారు.అయితే హార్దిక్ ఫిట్‌నెస్ పంజాబ్ కింగ్స్‌కు ఆందోళన కలిగించే అంశంగా మారింది. ఐపీఎల్ 2026 తర్వాత వరుస గాయాల కారణంగా అతడు పోటీ క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. ఇటీవల షిన్ గాయం కారణంగా ఆస్ట్రేలియా-ఏతో జరిగిన భారత్-ఏ వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు. ఇదే కారణంతో రానున్న సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ కోసం బరోడా జట్టులోనూ చోటు దక్కించుకోలేకపోయాడు.ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ మార్కస్ స్టోయినిస్‌ను లక్నో సూపర్ జెయింట్స్ పేసర్ మోహ్సిన్ ఖాన్‌తో మార్చుకోవాలని పంజాబ్ తొలుత భావించినట్లు సమాచారం. అయితే ఆ ఆలోచనలో మార్పు రావడంతో స్టోయినిస్‌ను 2027 సీజన్‌కు కొనసాగించే అవకాశముంది. మరోవైపు రాజస్థాన్ రాయల్స్, లక్నో సూపర్ జెయింట్స్ రెండు కంటే ఎక్కువ మంది ఆటగాళ్లతో కూడిన భారీ ట్రేడింగ్‌పై చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఈ ఒప్పందాలకు ఐపీఎల్ పాలక మండలి ఆమోదం లభించిన తర్వాతే అధికారిక ప్రకటనలు వెలువడనున్నాయి.ఐపీఎల్ 2027 మినీ వేలం డిసెంబర్ 16న గోవాలో జరగనుంది. ఆటగాళ్ల రిటెన్షన్ గడువును బీసీసీఐ నవంబర్ 17కు పొడిగించింది. తొల

గుర్నూర్ అదుర్స్.. అదొక్కటి చేస్తే ఇక అతడికి తిరుగుండదన్న కెప్టెన్ గిల్

న్యూజిలాండ్‌తో రెండో వన్డేలో భారత యువ పేసర్ గర్నూర్ బ్రార్ అద్భుత ప్రదర్శనపై కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ప్రశంసలు కురిపించాడు. అతడిలో మంచి వేగం, బౌన్స్ ఉన్నాయని.. బౌలింగ్‌లో నిలకడ పెంచుకుంటే మరింత రాణించగలడని అభిప్రాయపడ్డాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఒత్తిడిని తట్టుకుని ఆడటమే యువ బౌలర్లకు కీలకమని స్పష్టం చేశాడు.వెల్లింగ్టన్‌లో శనివారం జరిగిన రెండో వన్డేలో గర్నూర్ తన సత్తా చాటాడు. 10 ఓవర్లు వేసి 30 పరుగులిచ్చి నాలుగు వికెట్లు పడగొట్టాడు. బౌన్స్‌కు అనుకూలించిన పిచ్‌పై తన ఎత్తు, వేగాన్ని చక్కగా ఉపయోగించుకున్నాడు. కివీస్ బ్యాటర్లను ఇబ్బంది పెట్టి ఆ జట్టును 134 పరుగులకే ఆలౌట్ చేయడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ ప్రదర్శనకు గర్నూర్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు దక్కింది.మ్యాచ్ అనంతరం గిల్ మాట్లాడుతూ.. గత మ్యాచ్‌లోనూ గర్నూర్ బాగా బౌలింగ్ చేశాడని గుర్తుచేశాడు. మరిన్ని మ్యాచ్‌లు ఆడుతూ అనుభవం సంపాదిస్తే లైన్, లెంగ్త్‌లో నిలకడ పెరుగుతుందని చెప్పాడు. ఈ సిరీస్‌లో గర్నూర్‌తోపాటు ఆకిబ్ నబీ, అన్షుల్ కాంబోజ్ వంటి యువ పేసర్లు అర్ష్‌దీప్ సింగ్‌తో కలిసి బౌలింగ్ బాధ్యతలు పంచుకుంటున్నారు. జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్ లేని పరిస్థితుల్లో వీరిపై జట్టు ఆశలు పెట్టుకుంది. 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని తదుపరి తరం బౌలర్లను సిద్ధం చేసుకుంటోంది.యువ బౌలర్లలో అవసరమైన నైపుణ్యాలన్నీ ఉన్నాయని గిల్ అన్నాడు. అయితే ఒత్తిడిలోనూ వాటిని ప్రదర్శించగలగాలని సూచించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో రోజూ బౌలింగ్ చేస్తూ, కీలక సమయాల్లో జట్టుకు అండగా నిలిచే అనుభవం సంపాదించుకోవడం ముఖ్యమని పేర్కొన్నాడు.ఈ మ్యాచ్‌లో భారత్ నాలుగు పరుగుల తేడాతో డీఎల్ఎస్ పద్ధతిలో విజయం సాధించింది. వర్షం అంతరాయం కలిగించే సమయానికి భారత్ 26 ఓవర్లలో 113/7తో నిలిచింది. చివర్లో వికెట్లు కోల్పోవడం జట్టును ఇబ్బందుల్లోకి నెట్టిందని గిల్ అంగీకరించాడు. డీఎల్ఎస్ పద్ధతిలో నాలుగైదు పరుగుల తేడాతో ఓడిపోయి ఉంటే తీవ్ర నిరాశ ఎదురయ్యేదని, చివరకు గెలవడం సంతోషంగా ఉందని చెప్పాడు. ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 2-0 ఆధిక్యంలో నిలిచింది.

